TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 1556 సోమవారం, మే 11, 2026 , పేజీలు - 08 వెల : 4/-

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు


- ఎడిటర్ డెస్క్ - 94906 17666

## తమిళనాడు సీఎంగా 'విజయ్' అనే నేను..

# నాడు రాజకీయ చదరంగం.. నేడు అధికార పీఠం..

- రాజధానిలో దళపతి సరికొత్త శకం..
- మిత్రపక్షాల మద్దతుతో కొలువుదీరిన టీవీకే ప్రభుత్వం
- నాడు రాజకీయ చదరంగం.. నేడు అధికార పీఠం..
- గవర్నర్‌తో ప్రమాణం చేసిన జోసెఫ్ విజయ్

**చెన్నై, మే 10 :**తమిళనాడు రాజకీయ యవనికపై సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. ఆరు దశాబ్దాల పాటు సాగిన ద్రావిడ పార్టీల ఆధిపత్యానికి తెరదించుతూ.. తమిళగ వెట్రి కజగం (టీవీకే) సారథి, సినీ నటుడు విజయ్ తమిళనాడు ముఖ్య మంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఆదివారం ఉదయం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో కళ్లు మిరుమిట్లు గొలిపే రీతిలో జరిగిన వేడుకలో.. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ విజయ్‌తో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఉదయం 10 గంటలకు నిర్ణయించిన ముహూర్తం కంటే ముందే స్టేడియం పరిసరాలు టీవీకే కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయాయి. నల్లటి బ్లేజర్ ధరించి వేదికపైకి వచ్చిన విజయ్, అశేష జనవాహిని మధ్య "విజయ్ అనే నేను.." అంటూ గంభీర స్వరంతో చేసిన ప్రమాణం స్టేడియం మార్మోగేలా




చేసింది. విజయ్‌తో పాటు ఆయన కేబినెట్‌లోని తొమ్మిది మంది మంత్రులు కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈ చారిత్రక ఘట్టానికి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. సినీ రంగం నుంచి త్రిష వంటి ప్రముఖులతో పాటు విజయ్ తల్లిదండ్రులు ఎస్.ఏ. చంద్రశేఖర్, శోభ కూడా హాజరై భావోద్వేగానికి లోనయ్యారు.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీవీకే 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, మ్యాజిక్ ఫిగర్ (118)కు స్వల్ప దూరంలో నిలిచింది. అయితే కాంగ్రెస్ (5), వీసీకే (2), వామపక్షాలు (4), ఐఎంయూఎల్ (2) వంటి మిత్రపక్షాల మద్దతుతో మొత్తం 120 మంది ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకుని విజయ్ ప్రభుత్వం ఏర్పాటు చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం, ఈ నెల 13వ తేదీలోగా శాసనసభలో తన బలాన్ని నిరూపించుకోవాలని గవర్నర్ ముఖ్యమంత్రికి సూచించారు. తమిళనాడులో 1967 తర్వాత కాంగ్రెస్, డీఎంకే, అన్నాడీఎంకేయేతర ప్రభుత్వం కొలువుదీరడం ఇదే తొలిసారి కావడం విశేషం.

## మోదీ ఆశీర్వాదంతో వేగంగా

# తెలంగాణ అభివృద్ధి సాధ్యం



**హైదరాబాద్, మే 10:** దేశాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం భాగ స్వామ్యంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్య లు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాని మోదీ సహకరించాలని కోరారు. ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ కార్య్ర కమం కాదని, ఇది అభివృద్ధి ఉత్సవమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆశీర్వాదం ఉంటే తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్? లోని హెచ్ఐసీసీలో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానితో పాటు రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు."ఇది అభివృద్ధి ఉత్సవం. కేంద్ర ప్రభుత్వం కార్యక్రమం కాదు. జాతీయ భద్రత, జాతీయ అభివృద్ధే మనకు అత్యధిక ప్రాధాన్యం. ముందు భారత దేశం, తర్వాత ప్రజలు, ఆ తర్వాతే పార్టీ అనేది స్పష్టం. ఆ స్ఫూర్తితోనే దేశ నిర్మాణానికి ప్రధానమంత్రి మోదీ వికసిత్ భారత్ 2047ను ప్రకటించినప్పుడు, మేము భాగస్వాములయ్యాం. తెలంగాణ రైజింగ్ కు మీరు పూర్తి సహకారం అందిస్తారనే విశ్వాసం మాకు ఉంది. తెలంగాణను దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్, రైల్వే ప్రాజెక్టులు ప్రారంభించేందుకు మోదీ వచ్చారు" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు." ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిశాయి. మోదీ ఎన్నికలు పూర్తయ్యాక అభివృద్ధి పనులకు వచ్చారు. మనం అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. ప్రధాని మోదీ.. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన్మోహన్‌మోడల్‌ను అభివృద్ధి చేశారు.

# నాపై దుష్ప్రచారం చేస్తున్నారు..

## వేదికపై కంటతడి పెట్టిన బండి సంజయ్



**హైదరాబాద్, మే 10:** జై శ్రీరామ్ నినాదంతోనే గడీలను బద్దలుకొట్టామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. జై శ్రీరామ్ నినాదంతోనే పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చామని, అదే నినాదంతో తెలంగాణలోనూ అధికా రంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదికపై మాట్లాడుతూ.. తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారంటూ కంటతడిపెట్టుకున్నారు. తాము సనాతన ధర్మం కోసం పనిచేస్తున్నామని అన్నారు. తమ ధర్మాన్ని కించపరిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు.బండి సంజయ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'జై శ్రీరామ్ అంటే కడుపు నిండుతుందా అని కొందరు అన్నారు. జై శ్రీరామ్ నినాదమే మాలో పోరాటపటిమ నింపింది. జై శ్రీరామ్ అంటే కాంగ్రెస్ నేతలు భయపడుతున్నారు. పార్టీకి తలవంపులు తెచ్చే పనులు నేను చేయను. రాజకీయంగా ఎదుర్కోలేకే నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. భయపడడానికి నేను ఫామ్‌హౌస్‌లోని ఎలుకను కాను. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు ఏమయ్యాయి?'..

'రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. బీజేపీ నేతలు భేదాభిప్రాయాలు వీడాలి. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పోరాడాలి. మోదీ లేనిదే తెలంగాణలో ప్రభుత్వం నడవదు. బెంగాల్‌లో బీజేపీకి గెలుపు అంత సులభంగా రాలేదు.

## గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం

# రూ. 12 లక్షల కోట్ల నిధులిచ్చింది

**హైదరాబాద్, మే 10:** తెలంగాణ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అందరినీ వెన్నుపోటు పొడిచిందని, ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు ఇప్పుడు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అబద్ధపు హామీలతో ప్రజలను వంచిస్తున్నారని రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు.తెలంగాణ అభివృద్ధిలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పాత్రను వివరిస్తూ కిషన్ రెడ్డి కీలక గణాంకాలను వెల్లడించారు. గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం ఏకంగా రూ. 12 లక్షల కోట్ల నిధులను కేటాయించిందన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల కోసం రూ. 1.85 లక్షల కోట్లు ఇచ్చామన్నారు. ఇందులో భాగంగా 5 వందేభారత్ రైళ్లు, 42 రైల్వేస్టేషన్ల అభివృద్ధి, అలాగే 3 బుల్లెట్ ట్రైన్స్ కూడా తెలంగాణకు కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సన్న బియ్యం పథకానికి కేంద్రమే 80 శాతం



నిధులు ఇస్తోందని స్పష్టం చేశారు.హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ప్రసంగించిన కిషన్ రెడ్డి.. 'ఇవన్నీ రాహుల్ గాంధీ ఇచ్చారా? లేక కేసీఆర్ తెచ్చారా? ఇది మోదీ ప్రభుత్వ నిబద్ధత కాదా?' అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై విమర్శలు చేస్తూ.. ఆయన కేవలం ముస్లింల కోసమే పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపి ంచారు. ఓట్ల కోసం కాంగ్రెస్ మత రాజకీయాలకు తెరలేపిందని, పేరుతో ప్రభుత్వం ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తోందని మండిపడ్డారు.గాంధీ కుటుంబం చేతిలో తెలంగాణ బందీ'పదేళ్లు ఒకే కుటుంబం చేతిలో బందీ అయిన తెలంగాణ, ఇప్పుడు గాంధీ కుటుంబం చేతిలో చిక్కుకుపోయింది. అబద్ధపు గ్యారంటీలతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటు. కానీ మేము మాట తప్పం కాబట్టే కేంద్రంలో 3సార్లు అధికారంలోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు.ఎక్కడైనా బీజేపీదే విజయం!దేశంలోని 21 రాష్ట్రాల్లో బీజేపీ కూటమి అధికారంలో ఉండటమే మా పనితీరుకు నిదర్శనమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు గెలిచామని, ఈసారి ఆ విజయపరంపర మరింత కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# కేరళ ముఖ్యమంత్రి పదవి..

# ఆయన వైపే రాహుల్ గాంధీ మొగ్గు..

**తిరువనంతపురం, మే 10:** ఎన్నికల ఫలితాలు వెలువడి ఆరు రోజులు అవుతున్నా కేరళలో ముఖ్యమంత్రి ఎంపిక ఇంకా పూర్తి కాలేదు. ముఖ్యమంత్రిగా ఎవరిని ఎంపిక చేయాలనే అంశంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ఎంపీలు, మిత్ర పక్షాలతో ఇప్పటికే ఏఐసీసీ పరిశీలకులు చర్చలు జరిపారు. అభిప్రాయ సేకరణ కూడా పూర్తయింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో ఎక్కువ శాతం మంది ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వైపు మొగ్గు చూపారు. కానీ, ప్రజల్లో మాత్రం శాసనసభలో విపక్షనేతగా వ్యవహరించిన సీనియర్ నాయకుడు వీడీ సతీశన్ పేరు వినిపిస్తోంది.

సన్నిహితుడి వైపే రాహుల్ మొగ్గు..విశ్వసనీయ వర్గాల



సమాచారం ప్రకారం.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తన సన్నిహితుడు కేసీ వేణుగోపాల్ వైపు మొగ్గుచూపుతున్నారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో మల్లిఖార్జున ఖర్గేను కలవడాని కంటే ముందే రాహుల్ గాంధీ.. వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. తాజాగా జరిగిన మీటింగ్‌లో రాహుల్ గాంధీ పోస్టర్ల వివాదాన్ని ప్రస్తావించారు. సతీశన్‌పై వస్తున్న ఆరోపణల గురించి ప్రశ్నించారు. సతీశన్ స్పందిస్తూ.. వేణు గోపాల్‌ను ముఖ్యమంత్రిని చేయటం తనకు ఏమాత్రం ఇష్టం లేదని తేల్చి చెప్పారు.వేణుగోపాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హోదాలో ఉంటూ.. పార్టీలో క్యాంపులు, గ్రూపులను తయారు చేసేందుకు ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెచ్చారని సతీశన్ ఆరోపించారు. తాను ఎప్పుడూ స్వంత ప్రయోజనాల కోసం గ్రూపులను తయారుచేయడానికి అందరినీ కలుపుకుని వెళ్లానని చెప్పారు.

# బెంగాల్‌లో తృణమూల్ 'మెల్ట్‌డౌన్'..

## మమత, అభిషేక్‌లపై సొంత పార్టీ నేతల తిరుగుబాటు!



**కోల్‌కతా, మే 10:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో పెను మార్పులు కనిపిస ్తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ (ఠీఎ)లో మునుపెన్నడూ లేని విధంగా 'మెల్ట్‌డౌన్' పరిస్థితులు నెలకొన్నాయి. అధికారం కోల్పోవడంతోనే మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీలపై సొంత పార్టీ నేతలే తిరుగుబాటు జెండా ఎగురవేస్తున్నారు. పార్టీ అంతర్గత కుమ్ములాటలు ఇప్పుడు ఒక్కొక్కటిగా రచ్చకెక్కుతున్నాయి.పార్టీ ప్రతినిధిగా టీవీ చర్చల్లో చురుగ్గా పాల్గొనే రిజు దత్తా, ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారితో పాటు బీజేపీ నేతలకు క్షమాపణలు చెబుతూ వీడియో విడుదల చేయడం తాజా సంచలనం. గతంలో తాను చేసిన అనుచిత వ్యాఖ్యలన్నీ పార్టీ ఒత్తిడి వల్లే చేశానని ఆయన పేర్కొన్నారు. దీనిపై స్పందించిన టీఎంసీ.. రిజు దత్తాతో పాటు కోహినూర్ మజుందార్, కార్తీక్ ఘోష్‌లను ఆరేళ్ల పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.టికెట్ల కోసం రూ. 5 కోట్లు: మనోజ్ తివారీ సంచలన ఆరోపణలుమాజీ ఆత్మరక్షణలో పడేశాయి.

## కాల్పుల విరమణపై ఇరాన్‌కు అమెరికా తాజా ప్రతిపాదనలు..

# స్పందించిన ఇరాన్



**అమెరికా :** ఇరాన్ మధ్య శాంతి చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. శాశ్వతంగా కాల్పుల విరమణ కోసం ఇరు దేశాలు ప్రయత్ని స్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా కాల్పులు విరమణపై ఇరాన్‌కు అమెరికా ప్రతిపాదనలు పంపింది. తొమ్మిది అంశాలతో అమెరికా ప్రతిపాదనలు పంపింది. దీనిపై ఇరాన్ స్పందించింది. మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్తాన్ ద్వారా అమెరికాకు తన అభిప్రాయం తెలిపింది.14 అంశాలతో ఇరాన్ సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయిలో కాల్పుల విరమణ, శాంతి ఒప్పందం కావాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరుపుతున్న యుద్ధాన్ని కూడా ఆపాలని, హోర్ముజ్ గుండా నౌకల రవాణాకు తగిన భద్రత కల్పించాలని ఇరాన్ కోరుతోంది. శాశ్వత ప్రాతిపదికన కాల్పుల విరమణ కావాలని డిమాండ్ చేస్తోంది. అలాగే, ఈ ప్రాంతం నుంచి అమెరికా దళాలు పూర్తిస్థాయిలో వైదొలగాలని కూడా కోరుతోంది. అమెరికా--ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అమలవుతున్నప్పటికీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడి చేస్తోంది.

# పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇళ్లకు ప్రధాని మోదీ..

**హైదరాబాద్:**ప్రధాని మోదీ హైదరాబాద్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు హైదరాబాద్ వచ్చిన మోదీ.. కార్యక్రమం పూర్తైన అనంతరం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లారు, జూబ్లీహిల్స్‌లోని పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లిన ప్రధాని మోదీ.. ఇటీవల సర్జరీ చేయించుకున్న పవన్ కళ్యాణ్‌ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇంటికి వెళ్లారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లోని పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లారు. సైనస్ సమస్య కారణంగా పవన్ కళ్యాణ్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వచ్చిన ప్రధాని మోదీ.. జూబ్లీహిల్స్‌లోని పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మోదీని సాదరంగా ఆహ్వానించారు. ఆనంతరం 20 నిమిషాల పాటు



పవన్ కళ్యాణ్ నివాసంలో మోదీ ఉన్నారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్ సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి కూడా ఉన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ప్రధాని మోదీ.. సరైన విశ్రాంతి తీసుకుని త్వరగా కోలుకుని ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. మరోవైపు పవన్ కళ్యాణ్ ఇంటి నుంచి ప్రధాని మోదీ.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు సాదర స్వాగతం పలికారు. అనంతరం వివిధ అంశాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు తెలిసింది. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రోటోకాల్ పక్కన బెట్టి మరీ.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇళ్లకు వెళ్లటం ఇప్పుడు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణంగా ప్రధాని మోదీ ఇలాంటి అధికారిక కార్యక్రమాలకు వెళ్లినప్పుడు.. రాజకీయ నేతల ఇళ్లకు వెళ్లటం చాలా అరుదు.

అయితే దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీ ప్రాబల్యాన్ని పెంచే వ్యూహంలో భాగంగానే మోదీ, పవన్ కళ్యాణ్, చంద్రబాబు నివాసాలకు వెళ్లినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్డీఏ కూటమిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని చాటి చెప్పే వ్యూహంలో భాగంగానే ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నివాసాలకు వెళ్లినట్లు విశ్లేషణలకు వస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాలలో ఎన్డీఏ కూటమిని మరింత బలోపేతం చేసేందుకు, కొత్త భాగస్వామ్యులను ఆకర్షించే ప్రయత్నమనే విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తంగా హైదరాబాద్ పర్యటనకు వచ్చిన మోదీ.. ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం ఇళ్లకు వెళ్లటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# విద్యతో సమ్మర్ క్యాంప్‌కు శ్రీకారం

**ప్రధానోపాధ్యాయులు పొడెం కాంతారావు**



**నర్సంపేట మే 10 (నమస్తే భారత్ ) :** ప్రతి విద్యార్థి మేథస్సే దేశ భవిష్యత్తుకు పునాది అని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొడెం కాంతారావు అన్నారు. నర్సంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల)లో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు "విద్యతో సమ్మర్ క్యాంప్" కార్యక్రమాన్ని ఈ నెల 11 నుండి 25 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో నర్సంపేట పట్టణ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అలా 15 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం ఈ క్యాంప్ ప్రధాన ఉద్దేశమన్నారు.విద్యాపరమైన అంశాలతో పాటు నాట్యం, డ్రాయింగ్, రోల్ ప్లే,కమ్యూనికేషన్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్ వంటి విద్యేతర అంశాల్లో కూడా శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. క్యాంప్‌కు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం కూడా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్యాంప్‌కు పంపించి వారిమంచి భవిష్యత్తుకు సహకరించాలని కోరారు. విద్యావేత్తలు, సామాజిక వేత్తలు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎడ్జర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు

**-సర్పంచ్ బాదావత్ లచ్చపతి**

**నమస్తే భారత్ :-మరిపెడ :** ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని ఎక్కడ ఏమి జరిగిన సమాచారాన్ని తొందరగా పసిగట్టవచ్చని ఎడ్జెర్ల సర్పంచ్ బాదావత్ లచ్చపతి అన్నారు. ఆదివారం మండలంలోని ఎడ్జర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లచ్చపతి మాట్లాడుతూ నేర చరిత్రను అరికట్టడానికి ఉపయోగపడతాయని, ఈరోజు నుండి గ్రామం సీసీ కెమెరాల నిఘాలో ఉంటుందని, గ్రామంలో ఎలాంటి క్రైమ్ జరిగిన పోలీసులకు. ఉపయోగపడుతుందన్నారు. ఈ సీసీ కెమెరాలో గ్రామంలో జరుగుతున్న మంచి చెడు విషయాలను గుర్తించడానికి. ఉపయోగపడతా యన్నారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డు సభ్యురాలు మల్లెపంగు పుష్పాంజలి విజయ్, గ్రామపంచాయతీ కారోబర్ వేణుగోపాలచారి, గ్రామపంచాయతీ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్డి నాయక్**



**నమస్తే భారత్:-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన జినక వీరయ్య (లేట్) ఉప్పలమ్మ గార్ల కుమారుడు సురేష్ – సాన్విక గార్ల వివాహముకు మరిపెడ మున్సిపాలిటీ లోని కరుణ ఫంక్షన్ హాల్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన..డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్డి నాయక్.మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ వారి వెంట ఉగ్గంపల్లి సర్పంచ్ అయూబ్ పాష బిఆర్ఎస్ నాయకులు దూర పరుశురాం,జినక నవీన్,మస్తాన్,జినక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్లుల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు

వంటింట్లో ముఖ్య పదార్థంగా, సహజ ఔషధంగా వాడుకలో ఉంది వెల్లుల్లి. ఇందులో ఉండే ఔషధ గుణాలు అద్భుతం పచ్చి వెల్లుల్లిని తరిగి, నలిపి లేదా ముక్కలు చేసి తీసుకున్నప్పుడు 'అలిసిన్' అనే సల్ఫర్ విడుదలవుతుంది. ఈ అలిసిన్ గరిష్ట ఆరోగ్య ప్రయోజనాలిస్తుంది. వండినప్పటి కంటే పచ్చిగా తీసుకుంటేనే అలిసిన్ శరీరానికి ఉపయోగపడుతుంది. ఒక పచ్చి వెల్లుల్లి రెబ్బలో యాంటీఆక్సిడెంట్లు,విటమిన్లు,ఎంజైమ్.. శరీరాన్ని బలోపేతం చేస్తాయి. ఒకరకంగా వెల్లుల్లిని సూపర్ ఫుడ్ గా చెప్పుకోవచ్చు. రోజూ పచ్చి వెల్లుల్లితో దినచర్యను ప్రారంభించడం వల్ల గుండెకు ఎంతగానో మేలు. జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి రక్త ప్రసరణ, రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుందని, శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. రోజూ ఇది తక్కువ మోతాదులో తీసుకుంటే మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది. 1. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది గుండె సంబంధిత వ్యవస్థకు పచ్చి వెల్లుల్లి బలమైన మద్దతునిస్తుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. రక్తనాళాలను బిగుతుగా చేసి ఒత్తిడిని పెంచే ఆంజియోటెన్సిన్‌కు సహజ నిరోధకంగా పనిచేస్తుంది. దీనివల్ల కాలక్రమేణా గుండె జబ్బులు, స్ట్రోక్, రక్తపోటు ప్రమాదాలు తగ్గుతాయి. క్రమం తప్పకుండా వెల్లుల్లి తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయి సమతుల్యమవుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ (LDL)ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ (HDL)ను పెంచుతుంది. దీంతో ధమనులు ప్లేక్ రహితంగా మారతాయి. 2. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది జీర్ణవ్యవస్థకు పచ్చి వెల్లుల్లి అద్భుతమైన ప్రీబయోటిక్. ఇది ప్రేగులలోని ప్రయోజనకర బ్యాక్టీరియాకు ఆహారంగా మారి, ప్రాసెస్ చేసిన ఆహారాలు లేదా ఒత్తిడి వల్ల దెబ్బతిన్న మైక్రోబయోమ్‌కు సమతుల్యతను పునరుద్ధరిస్తుంది. దీనివల్ల పొట్ట ఉబ్బరం తగ్గి, మలబద్ధకం లేకుండా, పోషకాలు మెరుగ్గా శరీరానికి అందుతాయి. పచ్చి వెల్లుల్లిలోని సహజ ఎంజైమ్‌లు కడుపులో జీర్ణ రసాలను ప్రేరేపించి, మలబద్ధకం, గ్యాస్ లేదా అజీర్ణం వంటి సాధారణ సమస్యలను చికాకు లేకుండా నివారిస్తాయి. 3. రోగనిరోధక శక్తిని పెంచుతుంది పచ్చి వెల్లుల్లిలోని అలిసిన్ శక్తివంతమైన యాంటీమైక్రోబియల్ లక్షణాలతో రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. పచ్చిగా తిన్నప్పుడు బాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్‌లతో సమర్థవంతంగా పోరాడుతుంది. తెల్ల రక్త కణాలు చురుకుగా మారి, ఫ్లూ సీజన్‌లు లేదా కాలుష్యం నుండి రక్షణ కవచంగా పనిచేస్తాయి. 4. యాంటీఆక్సిడెంట్ రక్షణ కణాలను దెబ్బతీసి, వృద్ధాప్యాన్ని వేగవంతం చేసే హానికర ఫ్రీ రాడికల్స్‌ను పచ్చి వెల్లుల్లిలోని యాంటీఆక్సిడెంట్లు తటస్థీకరిస్తాయి. డైయాలిల్ డైసల్ఫైడ్ వంటి సల్ఫర్ సమ్మేళనాలు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి, కాలేయం, మెదడు, చర్మం వంటి ముఖ్యమైన అవయవాలను రక్షిస్తాయి. ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక సమస్యలతో ముడిపడిన మంటను తగ్గిస్తుంది. దీనివల్ల చర్మం కాంతివంతమౌతుంది. ఏకాగ్రత మెరుగుపడుతుంది.

# వేసవి సెలవులలో పిల్లల పట్ల జాగ్రత్తగా వహించండి

**దుగ్గొండి సీఐ సాయి రమణ**

**నర్సంపేట మే10 (నమస్తే భారత్ ) :** వేసవికాలంలో స్కూల్ సెలవుల కారణంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించడం మంచిదని దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ తెలిపారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ముఖ్యంగా యువత మరియు కౌమార దశ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. వేసవి తాపానికి పిల్లలు చెరువుల వద్దకు, బావుల వద్దకు ఈతకు వెళ్లడం సరదాగా భావించి వెళ్లడం ద్వారా అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, వాటి గురించి తల్లిదండ్రులు పిల్లలకు వివరించాలన్నారు. పిల్లలు సరదాగా



బైక్ డ్రైవింగ్ మోజుపడటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ అని, మైనర్లకు బైక్ డ్రైవింగ్ చేస్తూ పోలీసులు కంటపడితే బండి యజమాని మీద కేసు నమోదు అవుతుందని తెలిపారు. వేసవికాలంలో సరదాగా ఆట స్థలాల వద్ద యువత ఆడుకోవడానికి ఎక్కువ ఇష్టపడుతుంటారు.
ఆ ప్రదేశాలలో ఆకతాయిలు మీ పిల్లలకు మద్యపానం, ధూమపానం, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చే ప్రమాదం ఉంటుందని ,పిల్లలు ఎటూ వెలుతున్నారు. ఎం చేస్తున్నారో జాగ్రత్తగా గమనించాలని కోరారు. వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వడ దెబ్బకు గురికాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు.

# రైతుల మక్కల కొనుగోళ్లలో చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

**ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**

**నర్సంపేట, మే 10 (నమస్తే భారత్ ) :** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్నలను మద్దతు ధరతో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు. తక్షణమే బేషరతుగా రైతుల మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని, అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేశారు. ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన ఆయన రైతుల సమస్యలు, కొనుగోళ్ల



పరిస్థితిని పరిశీలించారు. జిల్లాలో లక్షకు పైగా ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి భారీ దిగుబడి వస్తుందని ముందే అంచనా ఉన్నప్పటికీ, సరిపడా కొనుగోలు కేంద్రాలు, గోదాములు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కొనుగోళ్లలో జాప్యం చేసి ప్రైవేట్ వ్యాపారులు, దళారులకు లాభం చేకూరుస్తున్నారని ఆరోపించారు. నెల రోజులుగా రైతులు మార్కెట్‌లోనే బస్తాలతో పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. అకాల వర్షాలతో ఇప్పటికే కొన్ని చోట్ల మొక్కజొన్న తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లు చేపట్టి రైతులకు మద్దతు ధర కల్పించాలని, లేకపోతే రైతులకు జరిగే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు, ఎంసీపీఐ(యు) నాయకుడు మహమ్మద్ రాజా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులలో పిల్లల పట్ల జాగ్రత్తగా వహించండి

**సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం మేడారం (నార్లపురం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కమలాకర్ )**

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్** వేసవికాలంలో స్కూల్ సెలవుల కారణంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించడం మంచిదని ఎస్ ఐ కమలాకర్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ముఖ్యంగా యువత మరియు కౌమార దశ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. వేసవి తాపానికి పిల్లలు చెరువుల వద్దకు,వాగుల వద్దకు బావుల వద్దకు ఈతకు వెళ్లడం సరదాగా భావించి వెళ్లడం ద్వారా అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా



ఉంటాయని,వాటి గురించి తల్లిదండ్రులు పిల్లలకు వివరించాలన్నారు. పిల్లలు సరదాగా బైక్ డ్రైవింగ్ మోజుపడటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ అని, మైనర్లకు బైక్ డ్రైవింగ్ చేస్తూ పోలీసులు కంటపడితే బండి యజమాని మీద కేసు నమోదు అవుతుందని తెలిపారు. వేసవికాలంలో సరదాగా ఆట స్థలాల వద్ద యువత ఆడుకోవడానికి ఎక్కువ ఇష్టపడుతుంటారు. ఆ ప్రదేశాలలో ఆకతాయిలు మీ పిల్లలకు మద్యపానం, ధూమపానం, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చే ప్రమాదం ఉంటుందని ,పిల్లలు ఎటూ వెలుతున్నారు. ఎం చేస్తున్నారో జాగ్రత్తగా గమనించాలని కోరారు. వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వడ దెబ్బకు గురికాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం మహిళా సంఘాలకు 10 లక్షల రూపాయల వడ్డీలేని రుణాలు ఒకే నినాదం - మా అక్క సీతక్క

**మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు వరకు**

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్** రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క తీసుకున్నది చారిత్రాత్మక నిర్ణయం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందనడానికి ఇదే నిదర్శనం మహిళా సంఘాలకు అందించే రూ.10 లక్షల బ్యాంకు రుణాలపై వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వమే భరించడం ఎంతో గొప్ప నిర్ణయం మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే




నినాదంతో సీఎం శ్రీరేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుంది పేద మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుంది గ్రామీణ ప్రాంత మహిళలు వడ్డీ భారం లేకుండా వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు పెంచుకుని కుటుంబాలను అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించిన మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలంగాణ రాష్ట్రంలో గల మహిళలు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడానికి ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు దోహదం చేస్తాయి కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల మహిళా అధ్యక్షురాలు గొంది సరిత

# మేడారం సర్పంచ్ పీరీల భారతి - వెంకన్న కుమారుడి వివాహముకు హాజరైనారు


**నూతన వధూవరులను ఆశీర్వధించిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్యం అన్న**

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్** తేదీ 10.05.2026 ఆదివారం తాడ్వాయి మండలం , మేడారం గ్రామ సర్పంచ్ పీరిల భారతి – వెంకన్న కుమారుడు వినోద్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య అన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ పెండ్లి కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ , మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్ , జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ దొర , ములుగు మండల యూత్ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్ మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి ,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్ , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్ , సీనియర్ నాయకులు పల్నాటి సత్యం , పులి నర్సయ్య గౌడ్ , తాండాల శ్రీను , మాజీ సర్పంచ్ మంకీడి నరసింహ స్వామి , ఆత్మ కమిటీ డైరెక్టర్ మర్రి నరేష్ , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మంకిడి ప్రశాంత్ , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ధి రెడ్డి , రంగరబోయిన జగదీష్ , మండల నాయకులు అనుమాండ్ల రాజీ రెడ్డి , ఆలేటి జైపాల్ రెడ్డి , గండికోట నారాయణ , యూత్ నాయకులు శనిగరపు చిరంజీవి , నూనావత్ శ్రీను , ఎనగంటి నరేష్ , మడకం శోభన్ , సోషల్ మీడియా కో ఆర్డినేటర్ లు గజ్జల రాజశేఖర్ , గజ్జల రాకేష్ , తదితరులు పాల్గొన్నారు





# బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు.. ఆరోజు పోలీస్ స్టేషన్‌లో ఏం జరిగిందో వివరించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



హైదరాబాద్ : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసుకు సంబంధించి బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక విషయాలు వెల్లడించారు. తనను లైంగిక వేధింపులకు గురిచేశాడని స్వయంగా మైనర్ బాలిక వచ్చి పోలీసుల ముందు చెప్పిందని తెలిపారు. బాధితురాలు న్యాయం కోసం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఇంతకీ ఆమె ఏం పాపం చేసింది, ఆమె కుటుంబం చేసిన పాపమేంటని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. బాధితురాలి తల్లితో ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు మాట్లాడానని తెలిపారు. బిడ్డకు న్యాయం జరగాలని ఆ తల్లి పడ్డ వేదన బాధ కలిగి స్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో న్యాయం ఇంత ఘోరంగా ఉంటుందా అని వ్యాఖ్యానించారు. చట్టం ఉన్నవాళ్లకు చుట్టంలా ఉంటదా అని అనిపిస్తోందని మండిపడ్డారు. ఆ తల్లితో మాట్లాడుతుంటే.. ఆమె చెప్పిన విషయాలు బాధ కలిగించాయని వివరించారు. తెలంగాణ వార్తలు' మే 8వ తేదీ సాయంత్రం 7 గంటల సమ యంలో ఆమె పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. అక్కడ కంప్లయింట్ అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వడానికి ఐదు గంటల సమయం పట్టింది. కంప్లయింట్‌లో ఉన్న కంటెంట్ మార్చాలని పోలీసులు ఒత్తిడి పెట్టారు. ఇందులో పెద్దపెద్ద వాళ్లు ఉన్నారని బెదిరించారు. పెద్దపెద్ద వాళ్ల పేర్లు రాయొద్దని సూచించారు. చివరకు ఆ తల్లి నా బిడ్డ, నేను మోదీ సభలో ఆత్మహత్య చేసుకుంటామని భయపెడితే తప్ప కంప్లయింట్‌కు అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వలేదు. అప్పటికి కూడా ఎఫ్ఐఆర్ డీటెయిల్స్ వారికి ఇవ్వలేదు. ఎఫ్ఐఆర్ కాపీ వచ్చిందో రాలేదో బాధితులకు తెలియదు. నేను ఆ తల్లితో మాట్లాడిన తర్వాతే ఎఫ్ఐఆర్ డీటెయిల్స్ తెలిశాయి.' అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇది హోంమంత్రిగా ఉన్న రేవంత్ పాలనలో నాలుగు పాదాలపై నడుస్తున్న ధర్మమని మండిపడ్డారు.' మోదీ గారూ.. మీరు ఈ దేశానికి ప్రధానమంత్రి.. బేటీ బచావో అనే నినాదం మీ నోటి నుంచే వచ్చింది. కానీ ఈ దేశంలో మహిళలపై అడుగడుగునా అఘాయిత్యాలు జరుగుతున్నాయి.

## బండి భగీరథ్‌పై పోక్సో కేసు పెట్టలేదు.. బాల్క సుమన్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ : కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్‌పై పోక్సోకేసు నమోదు చేయలేదని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. బాధిత మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల విషయంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇవాళ బాల్క సుమన్ హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. చెన్నూరు నియోజకవర్గంలో వడ్లుకొనే పరిస్థితి లేదని బాల్క సుమన్ అన్నారు. మంత్రి వివేక్‌కు కలెక్టర్ గుమాస్తా లాగా పనిచేస్తున్నారని విమర్శించారు. మంత్రి వివేక్ రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అకాల వర్షాల కారణంగా ప్రమాదవశాత్తూ లక్సెట్టిపేటలో నలుగురు రైతులు చనిపోతే మండిపడ్డారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ముగ్గురు బలి.. బావిలో పడి తల్లీకూతుళ్లు మృతి



హైదరాబాద్ :కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ముగ్గురు బలయ్యారు. మిషన్ భగీరథ నీటి సరఫరా సక్ర మంగా లేకపోవడంతో బట్టలు ఉతకడానికి బావి వద్దకు వెళ్లిన తల్లీకూతుళ్లు ప్రమా దవ శాత్తూ అందులో పడి మరణి ంచారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం బోర్గి గ్రామానికి చెందిన పరశురామ్, సావిత్రి(30) దంపతులు హైదరాబాద్‌లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. బంధువుల పెండ్లి ఉండటంతో వారం క్రితం సొంత గ్రామానికి కుటుంబంతో వచ్చారు. అయితే గ్రామంలో సరిగ్గా నీటిసరఫరా లేకపోవడంతో బట్టలు ఉతకడానికి సావిత్రి గ్రామ పొలిమేరలో ఉన్న బావి వద్దకు వెళ్లింది. ఆమెతో పాటు ఇద్దరు కూతుళ్లు నిఖిత(10), నందిని (8) వెళ్లారు.అక్కడ బట్టలు ఉతుకుతున్న సమయంలో ప్రమాదవశాత్తూ నందిని మొదట బావిలో జారిపడింది. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించి వరుసగా నిఖిత, సావిత్రి కూడా బావిలో పడిపోయారు. ఈ విషయం తెలుసు కున్న గ్రామస్తులు వచ్చి బావి నుంచి వారిని వెలికితీశారు. కానీ అప్పటికే ముగ్గురు మం ణించారు. ఈ ఘటనపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

## బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి : పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్



హైదరాబాద్ : హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాన్ని మొదలు పెట్టక ముందే బండి సంజయ్ కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.
తెలంగాణ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై నమోదైన పొక్సో కేసులో నిందితుడిగా ఉన్నందున మంత్రి వర్గం నుంచి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలన్నారు.
రేవంత్ రెడ్డి హోమ్ మంత్రిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు.తెలంగాణ వార్తలు సామాన్య మహిళ ఆర్తనాదాలను మోదీ,రేవంత్ వినాలని కోరారు. డీలిమిటేషన్ తో కూడిన మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో పార్లమెంటులో ప్రధాని మోదీ , ప్రతిపక్షాలు అన్యాయం చేశాయని మండిపడ్డారు. మహిళల కోసం ఎంతో చేస్తున్నామని సానుభూతి ప్రదర్శిస్తున్న ప్రధాని మాటలకే పరిమితమని ఆరోపించారు. మహిళలపై నేరాలు పెరుగుతున్న స్పందించరని బండి సంజయ్ కొడుకు పై పోక్సో కేసు విషయంలో రుజువైందని వెల్లడించారు.మైనర్ బాలిక పై అత్యాచారానికి పాల్పడింది తన కేబినెట్ సహాయ మంత్రి కొడుకని తెలిసినా మోదీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. పదమూడు గంటల పాటు మైనర్ బాలిక తనకు జరిగిన అన్యాయంపై ఎఫ్ఐఆర్ నమోదుకు పోలీస్ స్టేషన్‌లో ఎదురు చూసిందంటే రాష్ట్రంలో పోలీసులు సామాన్యుల పట్ల ఎలాంటి వివక్ష ప్రదర్శిస్తున్నారో , పాలక పక్షాలకు కొమ్ము కాస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు.
కేంద్ర, రాష్ట్ర హోం మంత్రులు కలిసి కేసును తొక్కిపెట్టే ప్రయత్నాలు చేయడం 2 కోట్ల మంది తెలంగాణ మహిళలను అవమానించడమేనని ఆరోపించారు. ప్రియాంక గాంధి మహిళనే కదా . సాటి మహిళ పై అత్యాచారం జరిగితే స్పందించారా అంటూ నిలదీశారు. బండి కొడుకును రక్షించాలని, ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు.

# బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి.. బీఆర్ఎస్వీ నాయకులు గెల్లు శ్రీనివాస్, తుంగ బాలు డిమాండ్



హైదరాబాద్ :కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైనా చర్య లు తీసుకోకపోవడం పట్ల బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్య క్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణ ప్రజలకు ఓ నీతి.. మంత్రి కొడుక్కి మరో నీతా అని ప్రశ్నించారు. బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర డీజీపీ కార్యాలయం ముందు బీఆర్ఎస్వీ మెరుపు ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్, తుంగ బాలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని విమర్శించారు. ఒక మైనర్ బాలిక మూడు నెలలుగా న్యాయం కోసం పోరాడాల్సి రావడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. బాధితురాలు, ఆమె కుటుంబాన్ని నేరస్థుల్లా వేధించడం అత్యంత దారుణమని మండిపడ్డారు."బేటీ బచావో" అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే బీజేపీ నాయకత్వం, ఇప్పుడు కేంద్ర మంత్రి కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో ఎందుకు మౌనం వహిస్తోందని వారు ప్రశ్నించారు. ఒక మైనర్ బాలిక అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు వెంటనే స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. బాధితురాలిపైనే ఎదురు కేసులు నమోదు చేయడం అమానుషమని మండిపడ్డారు. హనీ ట్రాప్, వసూళ్ల పేరుతో ఒక మైనర్ బాలికను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి బాధిత కుటుంబానికి అన్యాయం చేస్తున్నాయనే అనుమానం ప్రజల్లో పెరుగుతుందని వారు అన్నారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు బీజేపీ నాయకత్వం తీవ్ర స్థాయిలో స్పందించేదని.. కానీ ఒక మైనర్ బాలికకు సంబంధించిన ఈ ఘటనలో రాష్ట్ర బీజేపీ నేతలు నోరుమెదపకపోవడం అత్యంత దుర్మార్గమని అన్నారు. "సాధారణ ప్రజలకు ఒక న్యాయం.. కేంద్ర అధికార పార్టీల నేతల కుటుంబ సభ్యులకు మరో న్యాయమా?" అని ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానంగా అమలుకావాలని సూచి ంచారు. నిందితుడైన చేశారు.

## బండి భగీరథపై చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆఫీస్‌ను ముట్టడించిన బీఆర్ఎస్వీ



హైదరాబాద్ : మైనర్ బాలికపై అత్యాచారం చేసి పోక్సో కేసులో నిందితుడైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై చర్యలు తీసుకోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ బీఆర్ఎస్వీనాయకులు ఆదివారం డీజీపీ ఆఫీస్ ముట్టడించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బండి భగీర థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఉల్టా మైనర్ బాలిక కుటుంబ సభ్యులను వేధించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుంచి బండి సంజయ్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలని, బాధితురాలికి సరైన న్యాయం చేసి రక్షణ కల్పించాలని కోరారు.బండి సంజయ్ కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డికి కొంచెమైనా సిగ్గుండాలని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకుకు ఒక న్యాయం,అంటూ ప్రశ్నించారు.

## పెద్దపల్లి జిల్లాలో దళిత యువకుని దారుణ హత్య




మంథని రూరల్, మే 10 : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల వంశీ అనే దళిత యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఆదివారం ఉదయం మంథని మండలం గాడిదల గండి సమీపంలో కుళ్లిన స్థితిలో ఆయన మృతదేహం లభ్యమైంది. ఏప్రిల్ 30వ తేదీ నుండి వంశీ కనబడకుండా పోవడంతో మూడు, నాలుగు రోజుల తర్వాత అతని కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు.
మృతుని కాల్ డేటా ఆధారంగా హైదరాబాద్‌కు సంబంధించిన ఒక యువతి ని కలవడానికి వెళ్ళినట్లు గుర్తించిన పోలీసులు ఆ యువతిని అతని భర్తను తీసుకొచ్చి విచారణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.లవ్ ఎఫైరే హత్యకు కారణమా? సింగిరెడ్డిపల్లికి చెందిన వంశీ అదే గ్రామానికి చెందిన ఒక యువతితో ప్రేమ వ్యవహారం నడిపాడు. తర్వాత క్రమంలో ఆమె వేరొకరిని ప్రేమ వివాహం చేసుకోవడంతో ఇద్దరి మధ్య బ్రేకప్ అయినట్లు తెలిసింది. కాగా, ఇటీవల గ్రామ దేవతల కొలుపు సందర్భంగా తిరిగి గ్రామానికి వచ్చిన యువతితో మళ్లీ అతను చనువుగా వ్యవహరి ంచడంతో ఇద్దరి మధ్య ఫోన్ సంభాషణలు మొదలయ్యాయి.ఇది తెలిసిన ఆ యువతి భర్త చాకచక్యంగా ఆ యువతి తోటే అతన్ని ఏప్రిల్ 30న హైదరాబాద్‌కు పిలిపించి హత్య చేసి అతని శవాన్ని మంథని సమీపంలోని గాడిదల గండిలో వేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకోవడంతో వంశీ మృతదేహం కుళ్లిన స్థితిలో లభ్యమైనట్లు సమాచారం. హత్య జరిగి సుమారు పది రోజులు కావడంతో అతని మృతదేహం పూర్తిగా కుళ్లిన స్థితిలో లభ్యమయింది.

# ప్రధాని మోదీకి టీపీసీసీ చీఫ్ బహిరంగ లేఖ



హైదరాబాద్, మే10: ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బహిరంగ లేఖలో 10 అంశాలను ప్రస్తావించారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు ఆమోదం, మూసీ పునరుజ్జీవనానికి అనుమతులు, రీజినల్ రింగ్ రోడ్ దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. లేఖకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే... 1. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణహైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోంది. ట్రాఫిక్ ఒత్తిడి, ప్రజా రవాణా అవసరాలు పెరుగుతున్నాయి. అందుకే తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో విస్తరణను అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా ఎంచుకుంది. ఇప్పటికే మెట్రో ఫేజ్--1ను రాష్ట్ర ప్రభుత్వం ఎల్? అండ్? నుంచి 100 శాతం వాటా కొనుగోలు చేసింది. విస్తరణకు అడ్డంకులు తొలిగిపోవటంతో ఫేజ్--2 విస్తరణకు కేంద్రం తక్షణం ఆమోదం ఇవ్వాలని రాష్ట్రం కోరుతోంది. మొత్తం 122.9 కి.మీ. విస్తరణకు సుమారు రూ.38,595 కోట్ల ప్రాజెక్టుకు జాయింట్ వెంచర్‌లో చేపట్టేందుకు కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలి.2. మూసీ నది పునరుజ్జీవనంమూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం తగిన సహకారం అందించాలి. మూసీని కేవలం శుద్ధి ప్రాజెక్టుగా కాకుండా, నగర పర్యావరణం, ప్రజా ఆరోగ్యం, పర్యాటకం, పట్టణ సుందరీకరణకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టుగా ఎంచుకుంది. కేంద్రం ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలి. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు జాతీయ స్థాయి అర్బన్? రివర్ పునరుద్ధరణ ప్రాజెక్టుగా పరిగణించి కేంద్రం త్వరగా నిధులు, అనుమతులివ్వాలి.3. రీజినల్ రింగ్ రోడ్‌తెలంగాణ అభివృద్ధికి కీలకమైన రీజనల్ రింగ్ ?రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్? ఆమోదంతో పాటు నిధులు మంజూరు చేయాలి.? దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు అనుమతులు వెంటనే అప్రూవ్ చేయాలి. రీజనల్? రింగ్ రోడ్డు పూర్తైతే హైదరాబాద్‌పై రవాణా ఒత్తిడి తగ్గి, చుట్టుపక్కల జిల్లాల్లో పెట్టుబడులు, ఉపాధి, రవాణా సౌకర్యాలు పెరుగుతాయి.
4. రీజనల్ రింగ్ రైలురీజనల్? రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలి. వంద శాతం కేంద్రం నిధులతోనే ఈ ప్రాజెక్టు చేపట్టాలి.5. గ్రీన్? ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేహైదరాబాద్? నుంచి అమరావతి మీదుగా బందర్? పోర్ట్ వరకు 12 లేన్? గ్రీన్? ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్? హైవే, హైదరాబాద్? నుంచి బెంగుళూరు హై స్పీడ్? కారిడార్?ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్? ఫీల్డ్ ఎక్స్? ప్రెస్? హైవే నిర్మాణం చేపట్టేందుకు కేంద్రం చొరవ చూపాలి.6. రేడియల్ రోడ్లుఔటర్? రింగ్? రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్? రోడ్లను నిర్మించాల్సి ఉంది. రేడియల్ రోడ్ల నిర్మాణానికి సుమారు రూ.45 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. వీటిని రాష్ట్ర రోడ్లుగా కాకుండా, జాతీయ అభివృద్ధి కారిడార్లుగా పరిగణించాలి.7. హైదరాబాద్ సిగ్నల్ ఫ్రీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌ను సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ రిలీఫ్ నగరంగా మార్చే ప్రాజెక్టు కేంద్రం ఆర్థిక సాయం అందించాలి. ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లు, జంక్షన్ అభివృద్ధి, ప్రధాన జాతీయ రహదారుల విస్తరణకు నిధులివ్వాలి. ఈ తగ్గుతాయి.

## ఎన్‌హెచ్-167 విస్తరణతో పాలమూరులో పారిశ్రామిక విప్లవం.. కేంద్రం వరం



హైదరాబాద్ :తెలంగాణాపై కేంద్రం వరాల జల్లు కురిపిస్తూ కీలక ప్రాజెక్ట్ లను అందిస్తుంది. తెలం గాణాలోని మహబూబ్‌నగర్ జిల్లా పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి ఒక మైలురాయి అయ్యేలా కేంద్ర ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-పనాజీ ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా మహబూబ్‌నగర్ నుంచి కర్ణాటక సరిహద్దు గుడెబల్లూర్ వరకు 80 కి.మీ. మేర చీ-167 జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించే ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ మే 10న వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు.పీఎం గతిశక్తి పథకం కింద చీ-167 జాతీయ రహదారి విస్తరణరూ.3,180 కోట్ల అంచనా వ్యయంతో పీఎం గతిశక్తి పథకం కింద చేపట్టబోయే ఈ ప్రాజెక్టు మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు తెలంగాణ-కర్ణాటక మధ్య సమగ్ర అనుసంధానాన్ని ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం రెండు వరుసలుగా ఉన్న రహదారిని నాలుగు వరుసలుగా మార్చడం ద్వారా రవాణా సమ స్యలు తీవ్రంగా తగ్గి, సరకు రవాణా, ప్రయా ణికుల సౌకర్యం భారీగా మెరుగు పడనుంది.ఈ ప్రాజెక్ట్ లో నిర్మాణం చేసేవి ఇవేఈ ప్రాజెక్ట్ రూ.3,180 కోట్లు వ్యయంతో, 80 కి.మీ పొడవుతో మహబూబ్‌నగర్ నుంచి గుడెబల్లూర్ వరకు, హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ మోడల్ లో, ఖచీ= కన్‌స్ట్రక్షన్స్ దీనిని నిర్మాణం చేస్తుంది. ఈ విస్తరణలో 5 పెద్ద వంతెనలు, 36 చిన్న వంతెనలు, 260 కల్వర్టులు, 11 హై-లెవల్ వెహికల్ అండర్‌పాస్‌లు, 22 లో-లెవల్ అండర్‌పాస్‌లు మరియు ఒక రైల్వే ఓవర్ బ్రిడ్జ నిర్మించనున్నారు.హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌తో మహబూబ్‌నగర్‌ను అనుసంధానంరెండేళ్లలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌తో మహబూబ్‌నగర్‌ను అనుసంధానం చేస్తుంది. మూడు ఎకనమిక్ నోడ్స్, ఏడు లాజిస్టిక్స్ నోడ్స్ మరియు తొమ్మిది సామాజిక నోడ్స్‌లు ఏర్పాటు కానున్నాయి. దీంతో షాద్‌నగర్, కొత్తూరు, జడ్చర్ల వంటి పారిశ్రామిక ప్రాంతాలు మరింత ఊపందుకుంటాయి.ఈ జాతీయ రహదారి విస్తరణ పారిశ్రామిక విప్లవానికి నాంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, వాణిజ్యం, పర్యాటకం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం అవుతుంది. పాలమూరు ప్రాంతం అభిప్రాయపడుతున్నారు.

## తెలంగాణపై ప్రధాని మోదీకి ఏ మాత్రం ప్రేమ లేదు : సుమిత్రానంద్



హైదరబాద్ : తెలంగాణపై మోదీ ఏ మాత్రం ప్రేమ లేదని, అవకాశం వచ్చినప్పుడల్లా రాష్ట్రంపై విరుచుకుపడుతున్నారని టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ విమర్శిం చారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాటా ్లడారు. తెలంగాణలో విభజన హామీలు నెరవేర్చకుండా కేంద్రం తాత్సరం చేస్తుందని ఆరోపించారు .తెలంగాణ వార్తలుతెలంగాణకు మంచి జరిగే ఒక్క మాట కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడలేదని పేర్కొన్నారు. ఎన్నో అరాచకాలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. తెలంగాణలో బీజేపీ సర్కార్ నడుస్తోందని, బండి సంజయ్‌ను రేవంత్ రెడ్డి కాపాడు తున్నారని పేర్కొన్నారు.బీజేపీకి, మోదీకి చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని, పోక్సో కేసులో మంత్రి కుమారుడు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని విమర్శించారు. మైనర్ బాలిక వెనుక బీఆర్ఎస్ ఉందని దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

సోమవారం, మే 11, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ కల్యాణ్ ప్రశంసలు



**అమరావతి, మే 10 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరో కీలక గుర్తింపు లభించింది. కేంద్రప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్--2025, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్--2025 అవార్డుల్లో దేశవ్యాప్తంగా ఏపీ రెండో స్థానం సాధించింది. ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం స్పందించారు.. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రప్రభుత్వం గుర్తించడం గర్వకారణమని తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి కేంద్రం గుర్తింపు..గ్రామ పంచాయతీలు సాధించిన విజయాన్ని ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామప్రజల సమష్టి కృషి వల్లే ఈ గుర్తింపు వచ్చిందని అన్నారు. వివిధ విభాగాల్లో జాతీయ స్థాయి అవార్డులు సాధించిన గ్రామ పంచాయతీల్లో శృంగవరం, బొక్కసంపాలెం, చెముళ్లపల్లి, గుండమాల పేర్లు నిలిచాయి. ఈ గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు పవన్ కల్యాణ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకి కూడా పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వంలో రైతులను ముప్పుతిప్పలు పెట్టారు: మంత్రి నిమ్మల

**పశ్చిమ గోదావరి జిల్లా, మే 10:** పాలకొల్లు నియోజకవర్గంలో రూ 5.61 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని మంత్రి వెల్లడించారు.'2025-26 రబీ సీజన్లో రాష్ట్రంలో 1679 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 17.47 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించాం. ధాన్యం అమ్మిన 24 గంటల్లో 1.67 లక్షల మంది రైతుల ఖాతాలో రూ. 3870 కోట్లు జమ చేశాం. గత



వైసీపీ ప్రభుత్వంలో రైతులను అన్ని విధాల, ముప్పుతిప్పలు పెట్టారు. రానున్న సీజన్ కోసం కాలువల్లో తూడు, గుర్రపు డెక్క, పూడిక, తవ్వకం పనుల కోసం రూ. 397 కోట్లు కేటాయించి పనులు చేస్తున్నాం' అని మంత్రి రామానాయుడు తెలిపారు.

# మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత: వంగలపూడి అనిత



**కృష్ణా జిల్లా, మే 10 :** మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. తల్లుల త్యాగాలను మరవొద్దని పేర్కొన్నారు. అందరికీ మాతృదినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. ఈరోజు (ఆదివారం) కృష్ణా జిల్లా పెనమలూరు మండలం గోశాల వృద్ధ మహిళల ఆశ్రమంలో మదర్స్ డే వేడుకల్లో అనిత, ఎమ్మెల్యే బోడేప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. ఆ ఆశ్రమంలో ఎంతమందోకి ఆశ్రయం కల్పిస్తున్నారని చెప్పుకొచ్చారు. చాలామంది మాతృమూర్తులు వారి పిల్లలకు దూరంగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు ఒక చిన్న ఆనందాన్ని ఇవ్వాలని, వాళ్లందరి దీవెనలు పంచుకోవాలని ఈ ఆశ్రమానికి తాను వచ్చానని అన్నారు.
వీళ్లందరి కళ్లలో కనిపిస్తున్న ఆనందం, వాసవి మహిళా మండలి నడుపుతున్న తీరు తనకు చాలా స్ఫూర్తిని ఇచ్చిందని హోంమంత్రి అనిత తెలిపారు. ఈ ఆశ్రమం తమదే అనే భావన వారిలో ఉందని చెప్పుకొచ్చారు. సమాజంలో తల్లికి ఇచ్చే గౌరవస్థానం ప్రపంచంలో ఎవరికీ లేదని వ్యాఖ్యానించారు. దేవుడు కూడా ప్రథమ స్థానాన్ని తల్లికే ఇచ్చారని ప్రస్తావించారు. అలాంటి తల్లులు ఎప్పుడూ ఇబ్బంది పడకూడదని సూచించారు. పిల్లలను కనిపెంచడానికి వాళ్లు ఎన్ని త్యాగాలు చేస్తారో అందరికీ తెలుసునని తెలిపారు. ఒక బిడ్డను కనడానికి తల్లి ఎంతగానో ప్రసవ వేదన పడుతో ందని అన్నారు. అలాంటి తల్లుల ందరికీ ఒక ఆసరాగా నిలబడాల్సిన అవసరం మనందరిపై ఉందని చెప్పుకొచ్చారు. అందుకే ఈరోజు తన పిల్లలిద్దరినీ కూడా తీసుకువచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేశానని తెలిపారు. మహిళల విషయంలో మంత్రి నారా లోకేశ్ చూపుతున్న స్ఫూర్తిని కూడా మనం ఆదర్శంగా తీసుకోవాలని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.
సమాజంలో తల్లిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. ఈ ఆశ్రమంలోని తల్లులందరిని ఒకసారి కలిసి వారి ప్రేమను పంచుకోవాలనే ఇక్కడికి వచ్చామని.. వారి కష్టసుఖాలు కూడా విన్నానని చెప్పుకొచ్చారు. ఈరోజు వృద్ధుల ఆశ్రమాలు ఎక్కువగా పెరుగుతున్నాయని.. ఆ అవసరం లేకుండా ప్రతి బిడ్డ కూడా తల్లిని చూసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.

## అమ్మకు చెప్పలేని పని ఎప్పుడూ.. ఎవ్వరూ చేయొద్దు: లోకేశ్

**అమరావతి, మే 10:** మదర్స్ డే నేడు. ఈ నేపథ్యంలో తన తల్లి నారా భువనేశ్వరికి ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి, టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం తన ఎక్స్ ఖాతా వేదికగా నారా లోకేశ్ స్పందించారు. ' కనిపించే ప్రతి స్త్రీ.. కని పెంచిన అమ్మతో సమానం. మనల్ని ఈ లోకానికి పరిచయం చేసిన అమ్మకు చెప్పలేని పని ఎప్పుడూ, ఎవ్వరూ చేయొద్దు. ఇదే ప్రతి అమ్మ కోరుకునే కానుక. చిన్నప్పటి నుంచే మహిళలను గౌరవించడం, స్త్రీ పురుషులు సమానం అనే భావన నాలో పెంపొందించింది అమ్మ.
నా తల్లి స్ఫూర్తితోనే విద్యా శాఖలో నైతిక విలువల పాఠాలు ప్రవేశపెట్టాం. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం



మహిళలకు స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2 పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తుంది. బిడ్డలకు గురువు, దైవం, మార్గదర్శి రూపంలో అన్నీ తానైన మాతృమూర్తులందరికీ మదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. లవ్ యూ అమ్మా' అని నారా లోకేశ్ పేర్కొన్నారు.

## మహానాడు నిర్వహణ పార్టీకి సంబంధించినది: మంత్రి నారాయణ

**నెల్లూరు, మే 10:** నెల్లూరు జిల్లాలో కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ ఏడాది మహానాడు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ అగ్రనాయకత్వం నిర్ణయించింది. దీనిపై వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్న?న్నారు. వైసీపీ నేతల విమర్శలపై ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ఆదివారం నెల్లూరులో మండిపడ్డారు. మహానాడు నిర్వహణ పూర్తిగా టీడీపీకి సంబంధించిన విషయమన్నారు. ఏడాదికి మహానాడుని ఒక్కో జిల్లాలో నిర్వహిస్తామని చెప్పారు.గతంలో ఒంగోలు, రాజమండ్రి, విశాఖపట్నం, కడప జిల్లాలో ఈ మహానాడు నిర్వహించారని గుర్తు చేశారు. నెల్లూరులో ఇప్పటి వరకు జరపలేదన్నారు. తమ అభ్యర్థన మేరకు ఈ ఏడాది నెల్లూరులో మహానాడు నిర్వహిస్తున్నారని వివరించారు. దీనిపై ఇతరులు వాఖ్యలు చేయటం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. నెల్లూరు జిల్లాలో మహానాడు



నిర్వహణపై ఆ జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శలు గుప్పించారు.దీనిపై జిల్లాకు చెందిన టీడీపీ నేతలు ఇప్పటికే కాకాణికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఆ క్రమంలో నెల్లూరు నగర ఎమ్మెల్యే నారాయణ కూడా కాకాణి వ్యాఖ్యలపై స్పందించారు. ఈ ఏడాది నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది. అందుకు కోవూరు నియో జకవర్గ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లోని ఖాళీ స్థలాన్ని వేదికగా ఎంపిక చేసింది. మే 27 నిర్వహిస్తారు.

## మరో ఐఐటీ.. మరో తెలుగు విద్యార్థి.. ఒక్క రోజు వ్యవధిలో రెండు విషాదాలు..

**అమరావతి, మే 10 :** ఐఐటీ భువనేశ్వర్‌లో ప్రమాదవశాత్తూ బిల్డింగ్ నుంచి కిందపడి తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయారు. గూడురుకు చెందిన నిశాంత్ కుమార్ ఐఐటీ భువనేశ్వర్‌లో పీహెచ్‌డీ చేస్తున్నారు. అయితే ఆదివారం ఉదయం హాస్టల్ బాల్కనీ నుంచి ప్రమాదవశాత్తూ జారిపడి తీవ్రంగా గాయపడ్డారు. తోటి విద్యా ర్థులు గమనించి, ఐఐటీ సిబ్బంది సాయంతో ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అతను చనిపో యినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.రెండు ప్రముఖ ఐఐటీ విద్యాస ంస్థలలో ఒక్క రోజు వ్యవధిలో జరిగిన రెండు వరుస ప్రమాదాలు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు విద్యార్థుల ప్రాణాలను బలితీసుకు న్నాయి. ఐఐటీ పట్నాలో క్రికెట్ ఆడుతుండగా కరెంట్ షాక్ కొట్టి హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి ప్రాణాలు కోల్పోయిన ఘటన మరువ కముందే.. మరో



ఐఐటీలో ప్రమాదం చోటుచేసుకుంది. ఒడిశాలోని ఐఐటీ భువనేశ్వర్?లో చదువుతున్న ఏపీ విద్యార్థి అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోయాడు. ఏపీలోని గూడూరుకు చెందిన తనికొండ నిశాంత్ కుమార్ .. ఐఐటీ భువనేశ్వర్‌లో పీహెచ్‌డీ చేస్తున్నారు. ఆదివారం రోజు ఉదయం నిశాంత్ కుమార్.. తాను ఉండే హాస్టల్ బాల్కనీ నుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని గమనించిన తోటి విద్యార్థులు.. ఐఐటీ సిబ్బందికి సమాచారం అందించారు. అనంతరం విద్యార్థులు, ఐఐటీ సిబ్బంది కలిసి నిశాంత్ కుమార్‌ను ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే నిశాంత్ చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు నిశాంత్ కుమార్ చనిపోయిన విషయాన్ని కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. దీంతో అతని కుటుంబం విషాదంలో మునిగిపో యింది.మరోవైపు శనివారం ఉదయం పట్నా ఐఐటీలోనూ ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఐఐటీ పట్నాలో హైదరాబాద్‌లోని చందానగర్‌కు చెందిన హర్షిత్ రాజ్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతుండేవారు. అయితే శనివారం ఉదయం ఆరు గంటల సమయంలో హర్షిత్ రాజ్ క్యాంపస్‌లో క్రికెట్ ఆడుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. క్రికెట్ ఆడుతూ హరి?ిత్ రాజ్ ప్రమాదవశాత్తూ కరెంట్ పోల్ తాకాడు. విద్యుత్ స్తంభానికి కరెంట్ సరఫరా అవుతూ ఉండటంతో హర్షిత్ రాజ్‌కు కరెంట్ షాక్ కొట్టి కుప్పకూలిపోయాడు. అతన్ని వెంటనే నేతాజీ సుభాష్ చంద్రబోస్ మెడికల్ కాలేజీకి లేకపోయింది.


## సిద్ధమైన కృష్ణా జలాల ప్రాజెక్టు.. దశాబ్దాల నిరీక్షణకు తెర, కిడ్నీ బాధితులకు ఊరట



**అమరావతి, మే 10 :** ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలోని కిడ్నీ బాధిత గ్రామాలకు స్వచ్ఛమైన కృష్ణా జల ాలను అందించే ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. సుమారు 15 తండాల్లోని 57 వేల మంది జనాభాకు ప్రతి రోజూ 22 లక్షల లీటర్ల నీటిని అందించేలా కుదప సంపు నుంచి పైప్‌లైన్ నిర్మించారు. గత పదేళ్లుగా కిడ్నీ వ్యాధులతో వందలాది మంది మరణించిన ఈ ప్రాంతంలో.. సురక్షిత నీటి సరఫరా ద్వారా వ్యాధులను అరికట్టడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం ట్రయల్ రన్ నిర్వహి స్తుండగా.. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు దీనిని అధికారికంగా ప్రారంభించనున్నారు.ఎన్టీఆర్ జిల్లాలోని ఎ కొండూరు మండలం అంటేనే కిడ్నీ వ్యాధులకు నిలయంగా మారిపోయిన దుస్థితి. ఇక్కడి భూగర్భ జలాల్లో ఉన్న ఫ్లోరైడ్, ఇతర రసాయనాల కారణంగా వందలాది మంది గిరిజనులు కిడ్నీ వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ కిడ్నీ మరణాల పరంపరకు అడ్డుకట్ట వేయాలంటే సురక్షితమైన మంచినీటి సరఫరా ఒక్కటే మార్గమని దశాబ్ద కాలంగా బాధితులు మొరపెట్టుకుంటున్నారు. ఎట్టకేలకు ఈ ప్రాంత వాసుల కల నెరవేరుస్తూ.. కృష్ణా నది జలాలను తరలించే ప్రాజెక్టు నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం రికార్డు సమయంలో పూర్తి చేసింది.గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలోనే ఈ మండలంలో సుమారు 250 మందికి పైగా కిడ్నీ వ్యాధులతో మరణించారని గణాంకాలు చెబుతున్నాయి.

## విశాఖకు మహర్దశ.. 102 కి.మీ. మేర సెమీ రింగురోడ్డు, మారనున్న రూపురేఖలు

**అమరావతి, మే 10 :** విశాఖ నగరాన్ని రాబోయే 50 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కిలోమీటర్ల మేర సెమీ రింగురోడ్డు నిర్మించనున్నారు. భోగాపురం విమానాశ్ర యానికి ఏడు కనెక్టింగ్ రోడ్లు, బీచ్ కారిడార్‌తో పాటు రూ.14 వేల కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఉత్తరాంధ్రను ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుస్తూ ఆర్థిక కారి డార్‌ను బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చెబుతోంది. ఆంధ్ర పదేశ్ ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖపట్నం నగరాన్ని రాబోయే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేం దుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రణాళికలను అమలు చేస్తోంది. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, మంత్రి కొం డపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ సమీక్షలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సుమారు 6,836 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న వీఎంఆర్డీఏ పరిధిని మరింత పటిష్టం చేస్తూ.. నగరం నలుమూలలా విస్తరించేలా చర్యలు చేపట్టారు.విశాఖ నగర ంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, పారిశ్రామిక ప్రాంతాలను అనుసం ధానిం చడానికి రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కిలోమీటర్ల పొడవైన సెమీ రింగురోడ్డును ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ఈ నెలాఖరు నాటికి సిద్ధం కానుంది. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే.. నగరం మధ్యలోకి భారీ వాహనాలు రాకుండా నేరుగా హైవేలకు అనుసంధానం అయ్యే అవకాశం ఉంటుంది. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా నగర శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. నిర్మాణంలో ఉన్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రాధాన్యతనిస్తూ.. దానికి ఏడు కనెక్టింగ్



రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు రోడ్ల నిర్మాణం పూర్తి కాగా.. మిగిలినవి తుది దశలో ఉన్నాయి. విశాఖ నగరం నుంచి భోగాపురం వరకు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేలా ప్రత్యేక బీచ్ కారిడార్‌ను కూడా ప్రతిపాదించారు. ఇది పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించడమే కాకుండా సముద్ర తీర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు దోహదపడుతుంది.నగరవాసుల ప్రాథమిక అవసరాలను తీర్చేందుకు రూ.14 వేల కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే విశాఖలోని 95 శాతం ఇళ్లకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. అలాగే మాస్టర్ ప్లాన్ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన 90 శాతం వినతులను అధికారులు పరిష్కరించారు. ఉత్తరాంధ్రను మార్చడమే లక్ష్యంగా..

# దాడుల చరిత్ర జగన్‌ది.. ప్రజాస్వామ్య పాలన చంద్రబాబుది: బుద్దా వెంకన్న

**విజయవాడ, మే 10:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోషల్ మీడియా పోస్టులు, రాష్ట్ర శాంతిభద్రతలపై చేస్తున్న విమర్శలపై టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియా స్వేచ్ఛ, పోలీసుల పని తీరు గురించి మాట్లాడే కనీస అర్హత జగన్‌కు లేదని స్పష్టం చేశారు. వైసీపీ సోషల్ మీడియా వికృత చేష్టలకు స్వయంగా జగన్ సోదరి వైఎస్ షర్మిల, వైఎస్ సునీతలే బాధితులని బుద్దా వెంకన్న గుర్తు చేశారు. జగన్‌తో విభేదించినందుకు వైఎస్సార్ బిడ్డ అని కూడా చూడకుండా ఆమె పుట్టుకపై నీచమైన పోస్టులు పెట్టించిన చరిత్ర జగన్‌ది అని విమర్శించారు. నాడు ఆ పోస్టులను సమర్థించి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని నీతులు చెబుతున్నారు? అంటూ ధ్వజమెత్తారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చి, ప్రజలు ఆర్తనాదాలు చేస్తుంటే తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ పిడేలు వాయించుకున్నారని బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు. పలు బహిరంగ సభల్లో కొడాలి నాని, జోగి రమేష్ వంటి వారు మహిళలపై బూతులతో విరుచుకుపడుతున్నా జగన్ ఆనందించారే తప్ప ఎన్నడూ వారించలేదని విమర్శించారు. మీ దాడులు, దౌర్జన్యాలు భరించలేకే ప్రజలు మీకు 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. మాచర్ల దాడుల



నుంచి అమాయక కార్యకర్తల హత్యల వరకు జగన్ హయాంలో సుమారు 2,800 మంది టీడీపీ కార్యకర్తలు బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు అధికారంలో ఉన్నది కూటమి ప్రభుత్వం.. మేము తలచుకుంటే మీరు ఇలా రంకెలు వేసే దమ్ముంటుందా? కానీ, దాడులకు ప్రతి దాడులు ఉండకూడదని చంద్రబాబు మమ్మల్ని ఆపుతున్నారు అని బుద్దా స్పష్టం చేశారు. జగన్ అండతో చట్టాలను ఉల్లంఘించిన ఐపీఎస్ ఆయన గుర్తు చేశారు.

## బుల్లెట్ రైల్ కారిడార్ డిజైన్‌లో మార్పులు.. గంటకు 600 కి.మీ. వేగంతో, ఈ ప్రాంతాల మీదుగానే..

**అమరావతి, మే 10 :** దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడులను కలుపుతూ మూడు భారీ హైస్పీడ్ రైల్ కారిడార్ల నిర్మాణానికి రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోంది. గంటకు 600 కి.మీ. వేగంతో ప్రయాణించే విధంగా వీటి డిజైన్లలో మార్పులు చేయాలని ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్ ఆదేశించింది. హైదరాబాద్- అమరావతి- చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, చెన్నై- బెంగళూరు మార్గాల్లో ఎలైన్‌మెంట్లు ఖరార వుతు న్నాయి. వీటి ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గడమే కాకుండా పారిశ్రామిక, పర్యాటక రంగాలకు ఊతం లభించనుంది .కేంద్ర రైల్వే శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైస్పీడ్ రైల్ కారిడార్ల ప్రాజెక్టును వేగవంతం చేసింది. గతంలో గంటకు 350 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రూపొందించిన డిజైన్లను ఇప్పుడు గంటకు 600 కిలోమీటర్ల గరిష్ట సామర్థ్యానికి



అనుగుణంగా మార్చాలని నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ తాజా ఆదేశాలు జారీ చేసింది. ఈ మార్పులకు అనుగుణంగా అధికారులు ఇప్పుడు డీపీఆర్‌లను సిద్ధం చేస్తున్నారు. అయితే డిజైన్ 600 కి.మీ. వేగానికి తట్టుకునేలా ఉన్నప్పటికీ.. ప్రారంభంలో బుల్లెట్ రైళ్లను గరిష్టంగా గంటకు 320 కిలోమీటర్ల వేగంతోనే నడపాలని రైల్వే వర్గాలు నిర్ణయించాయి. ఇది భవిష్యత్తు అవసరాలకు, సాంకేతిక అభివృద్ధికి ముందుగానే సిద్ధంగా ఉండటంలో భాగమని అధికారులు చెబుతున్నారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# విజయ్‌ని అన్‌ఫాలో చేసిన కొడుకు.. ప్రమాణ స్వీకారానికి భార్యాపిల్లలు గైర్హాజరు, మెరిసిన త్రిష



**తమిళనాడు :** తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన వేళ ఆయన కుటుంబ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. విజయ్ భార్య సంగీత, ఇద్దరు పిల్లలు ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. ఇక విజయ్‌ని సోషల్ మీడియాలో అతడి కుమారుడు అన్‌ఫాలో చేశాడు. అదే సమయంలో విజయ్ ప్రమాణ స్వీకారోత్సవానికి నటి త్రిష హాజరై అందరి దృష్టిని ఆకర్షించారు. రాజకీయ విజయాల మధ్య విజయ్ కుటుంబ కలహాలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి.
తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. దాదాపు 6 దశాబ్దాల డీఎంకే, అన్నాడీఎంకే పార్టీల ఆధిపత్యాన్ని గద్దె దించుతూ.. తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. తమిళనాడు ముఖ్యమంత్రిగా ఆదివారం రోజున చంద్రశేఖర్ జోసెఫ్ విజయ్ బాధ్యతలు స్వీకరించి.. సరికొత్త చరిత్ర సృష్టించారు. అయితే.. విజయ్ జీవితంలో చారిత్రాత్మక వేడుకలో ఆయన భార్య సంగీత సోర్నలింగం.. పిల్లలు జేసన్ సంజయ్, దివ్య సాష గైర్హాజరు కావడం ఇప్పుడు తమిళ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారి ంది. మరీ ముఖ్యంగా భార్య సంగీతతో విడా కుల వ్యవహారం నడుస్తున్న వేళ.. జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆ కుటుంబం హాజరుకాకపోవడం చర్చకు దారి తీసింది.
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయ్ బిజీగా ఉన్న సమయంలోనే.. ఈ ఏడాది మార్చి నెలలో చెంగల్పట్టు కోర్టులో ఆయన భార్య సంగీత విడాకుల పిటిషన్ దాఖలు చేయడం వ్యక్తిగతంగా, రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 27 ఏళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలకాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్న సంగీత.. విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక నటితో విజయ్ వివాహేతర సంబంధం పెట్టుకు న్నారని.. అంతేకాకుండా ఆమెతో బంధాన్ని తెంచుకుంటానని తనకు హామీ ఇచ్చి కూడా మాట తప్పారని విడాకుల పిటిషన్‌లో పేర్కొన్నారు.అంతేకాకుండా తనను తీవ్ర అవమానాలకు గురిచేశారని.. ఆర్థికపరమైన ఆంక్షలు విధించారని కూడా సంగీత తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రస్తుతం లండన్‌లో ఉంటున్న సంగీత.. బ్రిటన్ పౌరసత్వంతో అక్కడే ఉంటూ కుటుంబాన్ని, వ్యాపారాలను చూసుకుంటున్నారు. ఈ క్రమంలోనే వీరికి ఒక కొడుకు, ఒక కుమార్తె. విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ (25), కుమార్తె దివ్య సాష (20) ప్రస్తుతం సంగీతతోనే లండన్‌లో ఉంటున్నట్లు తెలుస్తోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ ఘనవిజయం సాధించిన రోజే.. జేసన్ తన తండ్రిని ఇన్‌స్టాగ్రామ్‌లో అన్‌ఫాలో చేయడం గమనార్హం. జేసన్ సంజయ్.. గతంలో విజయ్ సినిమా వేట్టైకారన్‌లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా కనిపించినప్పటికీ.. ఇప్పుడు కెమెరా వెనుక ఉండి తన కెరీర్‌ను మలుచుకుంటున్నారు. విజయ్ కుమార్తె దివ్య ఈ వివాదాలపై ఇప్పటి వరకు ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు.మరోవైపు.. విజయ్ కుటుంబ సభ్యులు ఆసక్తికరంగా మారింది.

# మాతృ దినోత్సవం రోజు దారుణం.. తల్లి, తమ్ముడ్ని కాల్చి చంపిన వ్యక్తి



**లక్నో:** మాతృ దినోత్సవం రోజున ఒక వ్యక్తి దారుణానికి పాల్పడ్డాడు. కన్న తల్లితోపాటు తమ్ముడ్ని తుపాకీతో కాల్చి చంపాడు. ఆ తర్వాత ఇంటి నుంచి పారిపోయాడు. పోలీసులు ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బందా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రాజ్‌కిషోర్ గుప్తా కుటుంబానికి చెందిన పూర్వీకుల ఆస్తిని తండ్రి అమ్మాడు. దీని గురించి అతడు ఆగ్రహంతో ఉన్నాడు.కాగా, ఆదివారం తెల్లవారుజామున ఆ భూమి అమ్మకంపై తల్లి, తమ్ముడితో రాజ్‌కిషోర్ గొడవ పడ్డాడు. ఆగ్రహించిన అతడు గన్‌తో వారిపై కాల్పులు జరిపాడు. మాతృ దినోత్సవం రోజున కన్న తల్లితోపాటు సోదరుడ్ని హత్య చేశాడు. ఆ తర్వాత ఇంటి నుంచి పారిపోయాడు.మరోవైపు కాల్పుల శబ్దాలకు స్థానికులు ఉలిక్కిపడ్డారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు ఆ ఇంటికి చేరుకున్నారు. రక్తం మడుగుల్లో పడి ఉన్న మహిళ, ఆమె కుమారుడ్ని ఆసుపత్రికి తరలించగా అప్పటికే వారు మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు. ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆ ఇంటి నుంచి ఆధారాలు సేకరించారు. నిందితుడు రాజ్‌కిషోర్ అరెస్ట్ కోసం నాలుగు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# ఎమ్మెల్యే పదవికి విజయ్ రాజీనామా.. అసెంబ్లీ కార్యదర్శికి లేఖ




**తమిళనాడు :** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. తిరుచ్చి ఈస్ట్ ఎమ్మెల్యే స్థానానికి విజయ్ రాజీనామా చేశారు. ఈ మేరకు విజయ్ తరుపున మంత్రులు వెంకట్రామన్, సెంగోట్టియన్ రాజీనామా లేఖను అసెంబ్లీ కార్యదర్శికి సమర్పించారు. గత ఎన్నికల్లో విజయ్ పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నుంచి పోటీ చేసి గెలిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం.. తిరుచ్చి ఈస్ట్ సీటును వదులుకున్నారు.
తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్.. తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఈ ఎన్నికల్లో విజయ్ రెండుచోట్ల నుంచి పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తిరుచ్చి ఈస్ట్ (తిరుచిరాపల్లి ఈస్ట్) స్థానానికి టీవీకే విజయ్ రాజీనామా చేశారు. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ స్థానాల నుంచి పోటీ చేసి గెలిచిన విజయ్.. పెరంబూర్ ఎమ్మెల్యేగా కొనసాగాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే తిరుచ్చి ఈస్ట్ స్థానానికి ఆదివారం రాజీనామా చేశారు. విజయ్ తరఫున మంత్రులు సెంగోట్టియన్, వెంకట్రామన్ రాజీనామా లేఖను అసెంబ్లీ కార్య దర్శికి అందజేశారు. దీంతో ఆరు నెలల్లోపు ఈ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించే అవకా శాలు ఉన్నాయి.మరోవైపు చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో విజయ్ తమిళనాడు 13వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రిగా తొలి ప్రసంగం చేసిన విజయ్.. భావోద్వేగంగా మాట్లాడారు. తమిళనాడులో ప్రజా ప్రభుత్వం కొలువు దీరిందన్న విజయ్.. డైరెక్టర్ కుమా రుడు ఈ రోజు ముఖ్యమంత్రి అయ్యాడంటూ ఎమోషనల్ అయ్యారు. తాను ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చాయని.. అందరి వాడి నంటూ భావోద్వేగానికి గురయ్యారు. తనను ఎంతోమంది ఎన్నోరకాలుగా ఇబ్బంది పెట్టారని గుర్తు చేసుకున్నారు. గత డీఎంకే ప్రభుత్వ పాలన కారణంగా ప్రభుత్వ ఖజానా ఖాళీ అయ్యిందన్న విజయ్.. హామీల అమలుకు కొంత సమయం ఇవ్వాలని ప్రజలను కోరారు.సాధ్యమయ్యేవే చెబుతామని.. చెప్పిందే చేస్తామన్న విజయ్.. తానేమీ దేవదూతను కాదని, సాదాసీదా వ్యక్తినని చెప్పుకొచ్చారు. తమిళ ప్రజల ఆకాంక్షలు తనకు తెలుసన్నారు. తాను తప్పు చేయనని.. తన చుట్టూ ఉన్నవారితోనూ తప్పు జరగకుండా చూస్తానన్నారు.

# విజయ్ ప్రమాణస్వీకార కార్యక్రమం.. వందేమాతర గేయం పూర్తిగా ఆలాపన



**తమిళనాడు :** తమిళనాడు ముఖ్యమంత్రివిజయ్ ప్రమాణ స్వీకారం చేయడానికి ముందు వేదికపై వందేవ ాతర గేయాన్ని పూర్తిగా ఆలపించారు. ఈ సంద ర్భంగా గాయకులు వందేమాతరంలోని మొత్తం ఆరు చరణాలను పాడటం అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా అన్ని అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరంలోని రెండు భాగాలను మాత్రమే ఆలపిస్తారు. అయితే ఇకపై అందులోని ఆరు చరణాలను పాడాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలోనే ప్రమాణస్వీకారం సమయంలో తమిళనాడు కొత్త ప్రభుత్వం కేంద్రం ఉత్తర్వును తూచా తప్పకుండా పాటిం చింది. ఆ తర్వాత జాతీయ గీతం 'జనగణమన' ను, 'తమిళ తల్లి' గీతాలను ఆలపించారు. బంకించంద్ర ఛటర్జీ తొలుత 1875లో వందేమాతరం గేయాన్ని రచించారు. తర్వాత తన ఆనంద్‌మఠ్ నవలలో ఆ గేయాన్ని చేర్చారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభు త్వం వందేమాతరాన్ని జాతీయ గేయంగా ప్రకటించింది.ఆ గేయంలో ఆరు చరణాలుగా ఉండగా.. అందులో మతపరమైన ప్రస్తావన లేని రెండు భాగాలను ప్రభుత్వం స్వీకరించింది.

# ఉత్తర ప్రదేశ్‌లో మంత్రివర్గ విస్తరణ.. కొత్త మంత్రులుగా ఆరుగురు ప్రమాణ స్వీకారం




**ఉత్తర ప్రదేశ్ :** ఉత్తర ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలోని బీజేపీ కూటమి ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ చేపట్టింది. ఆదివారం ఆరుగురు కొత్త మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని లక్నోలోని జన్ భవన్‌లో ఆరుగురి చేత గవర్నర్ ఆనందిబెన్ పటేల్ ప్రమాణ స్వీకారం చేయించారు. భూపేంద్ర చౌదరి, మనోజ్ పాండే, క్రిష్ణ పాశ్వాన్, కైలాష్ సింగ్ రాజ్‌పుత్, హన్స్‌రాజ్ విశ్వకర్మ, సురేంద్ర దైలర్ మంత్రులుగా ప్రమాణం చేశారు.
వీరిలో భూపేంద్ర చౌదరి, మనోజ్ పాండేకు క్యాబినెట్ హోదా దక్కింది. అలాగే, మంత్రివర్గంలో మార్పులు కూడా చేపట్టారు యోగి ఆదిత్యనాథ్. ఇప్పటికే మంత్రులుగా ఉన్న అజిత్ సింగ్ పాల్, సోమేంద్ర తోమర్‌లకు స్వతంత్ర మంత్రులుగా అవకాశం కల్పించారు. ఉత్తర ప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్ రాజ కీయ అవసరాలకు అనుగుణంగా మంత్రివర్గ విస్తరణ చేపట్టి, పలువురికి అవకాశం కల్పిం చారు. యోగి 2.0లో 2024లో చేపట్టిన మంత్రివర్గ విస్తరణ తర్వాత మళ్లీ మంత్రివర్గాన్ని విస్తరించడం ఇదే మొదటిసారి.ఈసారి మంత్రివర్గ విస్తరణలో కూటమి పార్టీలకు కూడా ప్రాధాన్యం ఇచ్చారు.


# విజయ్ తొలి కేబినెట్‌లో.. 9 మంది మంత్రులు వీరే

**చెన్నై:** దశాబ్దాల ద్రవిడ పార్టీల ఆధిపత్యం తర్వాత తమిళనాడు రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైంది. నటన నుంచి రాజకీయాల్లోకి వచ్చిన విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం (టీవీకే) కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆదివారం ఉదయం చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సమక్షంలో విజయ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో 9 మంది టీవీకే ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.
1. ఎన్. ఆనంద్: విజయ్ పార్టీని ప్రారంభించక ముందే ఆయన అభిమాన సంఘాల సమాఖ్యకు అధ్యక్షుడిగా వ్యవహరించారు. టీవీకే ఏర్పాటులో కీలకమైన నిర్వహణ, నైపుణ్యాన్ని అందించారు. ఆ పార్టీకి మొట్టమొదటి ప్రధాన కార్యదర్శిగా ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. ఆ పార్టీ ప్రముఖ అధికార ప్రతినిధుల్లో ఆయన కూడా ఒకరు.
2026 అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నైలోని త్యాగరాయనగర్ నియోజకవర్గం నుంచి ఆనంద్ పోటీ చేశారు. చారిత్రకంగా డీఎంకే, అన్నాడీఎంకే ఆధిపత్యం వహించే ఈ స్థానంలో 51,632 ఓట్లు సాధించారు. డీఎంకే అభ్యర్థి రాజా అన్బళగన్‌ను ఆయన ఓడించారు. 2. ఆధవ్ అర్జున: 6 అడుగుల 7 అంగుళాల ఎత్తుతో ఆకట్టుకునే మాజీ జాతీయ స్థాయి




బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు ఆధవ్ అర్జున. తమిళనాడుకు చెందిన రాజకీయ వ్యూహకర్త, దాత, క్రీడా నిర్వాహకుడు. గత ఎన్నికల్లో డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్‌తో ఆయన పనిచేశారు. డీఎంకే విజయంలో కీలక పాత్ర పోషించారు. 2026 ఎన్నికల్లో చెన్నైలోని విల్లివాక్కం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీవీకే అభ్యర్థిగా ఆధవ్ అర్జున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ పార్టీలో ఎన్నికల ప్రచార నిర్వహణకు సంబంధించిన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తద్వారా పార్టీ అధ్యక్షుడు విజయ్, ప్రధాన కార్యదర్శి ఎన్ ఆనంద్ తర్వాత టీవీకేలో అత్యున్నత స్థాయి పదవిలో ఉన్న నాయకుడిగా ఆయన నిలిచారు. బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా కూడా ఆయన వ్యవహ రిస్తున్నారు. 3. ఎస్ కీర్తన: విజయ్ కేబినెట్‌లో ఏకైక మహిళా మంత్రి. తమిళనాడులోని బాణసంచా పరిశ్రమకు కేంద్రమైన శివకాశి నియోజకవర్గం నుంచి టీవీకే అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 29 ఏళ్ల కీర్తన, విజయ్ మంత్రివర్గంలో అతి పిన్న వయస్కురాలు. హిందీలో అనర్గళంగా మాట్లాడే ఆమె, క్షేత్రస్థాయి రాజకీయ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొ న్నారు. పార్టీ ఎన్నికల వ్యూహంలో కీలక పాత్ర పోషించారు. రాజకీయ సలహాదారుగా కూడా పనిచేశారు. శివకాశిలోని బాణసంచా పరిశ్రమల కార్మికులకు క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, మహిళలకు సమాన వేతనం కల్పిస్తామని కీర్తన హామీ ఇచ్చారు. 4. డాక్టర్ కేజీ అరుణ్‌రాజ్: తమిళనాడుకు చెందిన వైద్యుడు, మాజీ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారి. టీవీకే పార్టీకి విధాన, ప్రచార వ్యవహారాల ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో నామక్కల్ జిల్లాలోని తిరుచెంగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.
5. డాక్టర్ టీకే ప్రభు: ఆయన దంత వైద్యుడు. టీవీకేలో కీలక నేత. కారైకుడి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. విజయ్ తొలి కేబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 6. కేఏ సెంగోట్టయ్యన్: అన్నాడీఎంకేలో అత్యంత సీనియర్ నేత. ఐదు దశాబ్దాల అనుబంధం తర్వాత గత సంవత్సరం ఆ పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. విజయ్ పార్టీలో చేరి తమిళనాడులో రాజకీయ ప్రకంపనలు సృష్టించారు. 7. పి వెంకటరమణన్: న్యా యవాది అయిన ఆయన చెన్నైలోని కీలకమైన మైలాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీవీకే ఎమ్మెల్యేగా గెలుపొందారు. టీవీకే కోశాధికారిగా ఆయన వ్యవహరిస్తున్నారు. క్రియాశీల రాజకీయాలకు కొత్త అయినప్పటికీ, 2000 నుంచి విజయ్‌కు మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు చాలాకాలంగా సన్నిహితుడిగా ఉన్నారు.

# ఒక్క ఓటుతో ఓడిన డీఎంకే మాజీ మంత్రి.. టీవీకే ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవాలంటూ హైకోర్టులో పిటిషన్




**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన డీఎంకే మాజీ మంత్రి ఒకే ఒక్క ఓటు తేడాతో ఓడిపోయారు. ఈ నేపథ్యంలో మద్రాస్ హైకోర్టును ఆయన ఆశ్రయించారు. ఆ స్థానంలో గెలిచిన టీవీకే ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవాలని కోరారు. డీఎంకే మాజీ మంత్రి కేఆర్ పెరియకరుప్పన్, తిరుపత్తూరు అసెంబ్లీ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే టీవీకే అభ్యర్థి సీనివాస సేతుపతి చేతిలో కేవలం ఒక్క ఓటు తేడాతో ఆయన ఓడిపోయారు. సీనివాస సేతుపతి 83,375 ఓట్లు సాధించారు.కాగా, శివగంగ జిల్లాలోని తిరుప్పత్తూరు నియోజకవర్గానికి చెందిన ఓటరు మణికందన్ శివానంతం, సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. తాను ఓటు వేయడానికి మస్కట్ నుంచి వచ్చినందుకు 'గర్వంగా' ఉన్నదని తెలిపాడు. తన ఒక్కడి ఓటు ఇక్కడి ఫలితాన్ని మార్చి వేసి ఉంటుందని పేర్కొన్నాడు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.ఈ నేపథ్యంలో ఒక్క ఓటు తేడాతో ఓడిన డీఎంకే అభ్యర్థి కేఆర్ పెరియకరుప్పన్, మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్‌పై తుది తీర్పు వెలువడే వరకు కొత్తగా ఎన్నికైన టీవీకే ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయకుండా లేదా శాసనసభ కార్యకలాపాల్లో పాల్గొనకుండా నిరోధించేలాచేయాలని కోరారు.

# గన్ గురిపెట్టి, డబ్బులు ఇవ్వమని వేడుకున్న టీచర్.. తర్వాత ఏం జరిగిందంటే?



**లక్నో:** టీచర్‌గా పని చేస్తున్న వ్యక్తి అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. ఒక చోట దోపిడీకి ప్రయత్నించాడు. గన్ గురిపెట్టిన అతడు డబ్బులు ఇవ్వమని బతిమిలాడాడు. అక్కడి నుంచి పారిపోతుండగా జనం పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి 8 గంటల సమయంలో కాజీ సరాయ్ ప్రాంతంలోని కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్సీ)కు ఒక వ్యక్తి చేరుకున్నాడు. తలకు హెల్మెట్ ధరించిన అతడు గ్రిల్ నుంచి సీఎస్సీ ఆపరేటర్ జావేద్ అలీకి తుపాకీ గురిపెట్టాడు. 'నేను చాలా అప్పు చేశాను. నాకు రూ. 10,000 ఇవ్వండి' అని పలుమార్లు వేడుకున్నాడు.కాగా, సీఎస్సీ ఆపరేటర్ జావేద్ అలీ అప్రమత్తం కావడంతో ఆ వ్యక్తి బయటకు పరుగెత్తాడు. అయితే రోడ్డుపై ఉన్న జనం అతడ్ని పట్టుకుని కొట్టారు. ఆ తర్వాత పోలీసులకు అప్పగించారు. వారణాసిలోని భరత్‌పూర్ గ్రామానికి చెందిన గౌతమ్ పటేల్‌గా గుర్తించారు. ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా అతడు పనిచేస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు.
మరోవైపు పెరుగుతున్న అప్పులు, నెలవారీ వాయిదాల కారణంగా తాను తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్నట్లు గౌతమ్ పోలీసులకు తెలిపాడు. అందుకే దోపిడీకి ప్రయత్నించినట్లు అతడు చెప్పాడు. దీంతో నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు.

# చార్టర్ బోటులో భారీ పేలుడు.. 11 మందికి గాయాలు



**అమెరికా:** అమెరికా ఫ్లోరిడా రాష్ట్రం లో ఓ చార్టర్ బోటు భారీ పేలుడు సంభవించింది. మియామి నగర సమీపంలోని బిస్కేన్ బేలో శనివారం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో ఒక చిన్నారితో సహా 11 మంది గాయపడ్డారు. పర్యాటకానికి ప్రసిద్ధి చెందిన హాలోవర్ సాం డ్‌బార్ సమీపంలో ఈ ఘటన జరిగింది. 'నాటీ నేబర్స్' అనే 40 అడుగుల పడవలో సుమారు 14 మంది ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవి ంచింది. ఈ ధాటికి బోటులో ఉన్న ప్రయాణికులు గాల్లోకి ఎగిరి నీటిలో పడ్డారు. మాచారం అందుకున్న వెంటనే మియామి-డేడ్ ఫైర్ రెస్క్యూ, యూఎస్ కోస్ట్ గార్డ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రమాద తీవ్రత దృష్ట్యా దీనిని 'లెవెల్ 2 మాస్ క్యాజువాలిటీ'గా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిలో కొందరికి తీవ్రంగా కాలిన గాయాలు కాగా.. మరికొందరికి స్వల్ప గాయాల య్యా యని అధికారులు తెలిపారు. బోటు ఇంజిన్‌ను స్టార్ట్ చేసే సమయంలో గ్యాస్ లీక్ కావడం వల్లే ఈ పేలుడు జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.బోటు కెప్టెన్ తొందరపడి భద్రతా నిబంధనల ప్రకారం బ్లోయర్లను ఆన్ చేయకుండానే ఇంజిన్ స్టార్ట్ చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఒక ప్రత్యక్ష సాక్షి ఆరోపించారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ముగ్గురమ్మల స్వరూపం- త్రికూట పర్వత గుహాలో వెలసిన వైష్ణోదేవి చరిత్ర ఇదే

వైష్ణోదేవి ఆలయం ప్రసిద్ధి చెందిన అమ్మవారి పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వైష్ణవ దేవి కొండలపై నెలకొని ఉంది. హిందువులు వైష్ణవ దేవినే మాతా రాణి అని, వైష్ణవి అని కూడా సంభోదిస్తారు. వైష్ణోదేవి యాత్ర చాలామంది చేసి ఉంటారు కానీ అందరికీ అమ్మవారి చరిత్ర గురించి తెలిసి ఉండకపోవచ్చు. ఈ కథనంలో వైష్ణో దేవి ఆలయంలో కొలువైన అమ్మవారి చరిత్ర గురించిన తెలుసుకుందాం.



**ముగ్గురమ్మలు మూర్తీభవించిన దేవిగా!**

తనను దర్శించిన భక్తులకు ధర్మార్ధ కామ మోక్షాలు ప్రసాదించే జగజ్జననిగా వైష్ణో దేవి మాత పూజలందుకుంటోంది. ఈ చల్లని తల్లి దర్శనార్ధం భక్తులు ఎక్కడెక్కడి నుంచో సంవత్సరం పొడుగునా అశేష సంఖ్యలో తరలి రావడం ఈ తల్లి మహిమకి నిదర్శనం. ఆ దేవిని దర్శించినవరెవరూ రిక్త హస్తాలతో వెను తిరగరని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**వైష్ణోదేవి ఆలయం ఎక్కడుంది?**

వైష్ణోదేవి ఆలయం జమ్ము కశ్మీర్?లోని కాత్రా అనే ప్రదేశంలో పర్వత శిఖరాల్లో సముద్రమట్టానికి 5200 అడుగుల ఎత్తులో వెలసి ఉంది. త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి తన భక్తుల కోర్కెలు తీర్చే చల్లని తల్లి. అత్యంత పురాతనమైన ఈ ఆలయం ఏ యుగానికి చెందినదో ఆధారాలు లేవు. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ ఆలయం వున్న గుహ ఒక మిలియన్ సంవత్సరాల ప్రాచీనమైనదని కనుగొన్నారు.

**ఉత్తరాది వారి కొంగు బంగారమై విలసిల్లే ఈ దేవి**

వైష్ణోదేవి ప్రాశస్త్యం దక్షిణాదిలో అంత ఎక్కువగా కనబడదు. అందుకే అక్కడివారు ఈ దేవిని లక్ష్మీ స్వరూపమని కొందరు, పార్వతీ స్వరూపమని కొందరు చెబుతారు. నిజానికి మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి ఈ ముగ్గురి తేజోమయ స్వరూపమే ఈ తల్లి.

**వైష్ణోదేవి పవిత్ర గాథ**

పూర్వం జగన్మాత తాను అసుర సంహారంలో నిమగ్నమై ఉన్న సమయంలో భూలోకంలో ధర్మాన్ని రక్షించి, ప్రజలని కాపాడేందుకు మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతుల తేజస్సుతో ఒక శక్తిని ఆవిర్భవింప చేసింది. సంకల్పమాత్రం చేత అక్కడ అందమైన యువతి ప్రత్యక్షమైంది. వారు ఆ యువతిని భూలోకంలో ధర్మ సంరక్షణార్ధం రత్నాకర సాగర్ అనే ఆయనకి పుత్రికగా విష్ణు అంశతో జన్మించి ధర్మ హిత కార్యాలు చేయమని, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత శ్రీ మహా విష్ణువు లో ఐక్యం చెందుతావని చెబుతారు. ఆ మహాశక్తుల ఆదేశానుసారం రత్మాకరసాగర్ ఇంట జన్మించిన ఆ బాలిక వైష్ణవిగా పెరగసాగింది.

**చిరుప్రాయంలోనే తపస్సు**

వైష్ణవి చిన్నతనం నుంచి జ్ఞాన సముపార్జనలో లీనమైంది. తపస్సుతో తన జీవన ధ్యేయం సాధ్యమని తలచి అడవుల్లోకి వెళ్లి తపస్సు చేయసాగింది. అదే సమయంలో 14 సంవత్సరాలు అరణ్యవాసంలో వున్న శ్రీరామచంద్రుడు అక్కడికి వచ్చాడు. వైష్ణవి శ్రీరామచంద్రుణ్ణి ఆ శ్రీమహావిష్ణువుగా గుర్తించి, తనని ఆయనలో లీనం చేసుకోమని కోరింది. శ్రీరామచంద్రుడు దానికి తగిన సమయం కాదని, తన అరణ్యవాసం తర్వాత తిరిగి వైష్ణవి దగ్గరకు వస్తానని , ఆ సమయంలో ఆమె తనని గుర్తిస్తే తప్పక తనలో ఐక్యం చేసుకుంటానని తెలిపాడు.

**శ్రీరాముని గుర్తించని వైష్ణవి**

ఆ ప్రకారమే శ్రీరామచంద్రుడు అరణ్యవాసం, రావణవధానంతరం అయోధ్యకు తిరిగి వెళ్తూ ఆమె దగ్గరకు ఒక వృద్ధుడి రూపంలో వచ్చాడు. కానీ ఆ సమయంలో వైష్ణవి ఆయనని గుర్తించలేకపోతుంది. అందుకని భగవంతునిలో ఐక్యమయ్యే ఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట పర్వతసానువుల్లో ఆశ్రమాన్ని నెలకొల్పుకుని తన తపస్సు కొనసాగించింది. అనతికాలంలోనే ఆవిడ శక్తిని గ్రహించిన ప్రజలు అమ్మవారి దర్శనం కోసంఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట త్రికూట పర్వతానికి రావడం మొదలు పెట్టారు.

**భైరవ నాథుని ఆగడాలు**

కొంతకాలం తర్వాత గోరఖ్ నాథ్ అనే తాంత్రికుడు వైష్ణవి గురించి, ఆమె దీక్ష గురించి తెలుసుకుని, శ్రీరామచంద్రుడు ఆదేశించిన ప్రకారం ఆమె ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిందో లేదో తెలుసుకోవాలనే కుతూహలంతో, వివరాలు తెలుసుకోవడానికి అత్యంత సమర్ధుడైన తన శిష్యుడు భైరవనాధుణ్ణి పంపాడు. భైరవ నాధుడు చాటుగా వైష్ణనిని గమనించాడు. తపస్విని అయినా వైష్ణవి ఎల్లప్పుడు ధనుర్బాణాలు ధరించి వుండటం, ఆవిడకి రక్షగా లంగూర్, ఒక భయంకర సింహం వుండటం గమనించాడు. భైరవ నాధుడు వైష్ణవి అందానికి ముగ్ధుడై తనని వివాహం చేసుకోమని ఆమెని వేదించసాగాడు.

**భైరవ సంహారం**


ఒకానొక సమయంలో భైరవుడు వైష్ణవిపట్ల అమర్యాదగా ప్రవర్తించాడు. అయితే ఈ వివాదం పెద్దది చేసి భైరవుని శిక్షించటం ఇష్టంలేని వైష్ణవి తన తపస్సును కొనసాగించటానికి వాయురూపంలో పర్వతాల్లోకి వెళ్తుంది. కానీ భైరవుడు ఆమెని వదలకుండా వెంటాడుతాడు. ఆ సమయంలో త్రికూట పర్వతంలోని ఈ పవిత్ర గుహ బయట దగ్గర తనను వెంటాడుతున్న భైరవుడి తలని ఒక్క వేటుతో నరుకుతుంది. తెగిన భైరవుడి తల కొంచెం దూరంలో ఒక పర్వత శిఖరం మీద పడింది. అప్పుడు తన తప్పుతెలుసుకున్న భైరవుడు వైష్ణవీదేవిని క్షమించమని ప్రార్ధిస్తాడు. మాత దయతలచి తన భక్తులంతా తన దర్శనం తర్వాత భైరవుణ్ణి దర్శిస్తారని, అప్పుడే వారి యాత్ర సంపూర్ణమవుతుందని వరమిస్తుంది.

**ముగ్గురమ్మల స్వరూపం**

తదనంతరం వైష్ణవి తన ధ్యేయం నెరవేర్చుకోవడానికి, శ్రీ మహావిష్ణువు లో లీనమయ్యే అర్హత సంపాదించుకోవడానికి, త్రికూట పర్వతం పైన గుహాలో లక్ష్మి, సరస్వతి, పార్వతి స్వరూపాలైన 3 తలలతో 5.5 అడుగుల ఎత్తయిన రాతి రూపం ధరించింది. వైష్ణోదేవి గుహాలయం లో మనకి కనిపించే మూడు రాతి రూపాలను స్థానిక ప్రజలు పిండి అంటారు. వాటినే మహాకాళీ, వైష్ణో దేవి, మహా సరస్వతి గా అక్కడి పండితులు చెప్పారు ఇదే వైష్ణో దేవి కథ. వైష్ణోదేవి యాత్ర చేయాలనుకునే వారు కాలినడకన, డోలీల్లో, గుర్రాలపై కొండమీదకు చేరుకోవచ్చు. ఎత్తైన కొండల మీద నుంచి కనిపించే అందమైన ప్రకృతి దృశ్యాలు ప్రయాణం బడలికను తెలియనీయదు. యాత్ర మొత్తం భక్తులు 'జై మాతాకీ' అంటూ లయ బద్ధంగా చేసే యాత్రికుల్లో ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

# యెజ్డి రోడ్‌స్టర్‌లో స్పెషల్ ఎడిషన్- టీజర్ చూశారా


ద్విచక్ర వాహన తయారీ సంస్థ క్లాసిక్ లెజెండ్స్ మాతృ సంస్థ అయిన యెజ్డి మోటార్‌సైకిల్ తన "రోడ్‌స్టర్ యెజ్డి రోడ్‌స్టర్?"లో కొత్త ప్రత్యేక ఎడిషన్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఈ బైక్‌ను మార్చి 3, 2026న విడుదల చేయబోతోంది.యెజ్డి మోటార్‌సైకిల్ సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా కంపెనీ కొత్త క్రిప్టిక్ టీజర్ చిత్రాన్ని షేర్ చేసింది. ఈ అప్?కమింగ్ బైక్ గురించి ఎటువంటి కచ్చితమైన వివరాలను వెల్లడించనప్పటికీ, దీని క్యాప్షన్?లో రోడ్‌స్టర్ అనే హ్యాష్‌ట్యాగ్ ఉంది. కంపెనీ ఈ ప్రత్యేక ఎడిషన్ ను నియో-రెట్రో మోటార్‌సైకిల్ ఆధారంగా తీసుకొస్తుందని తెలుస్తోందిఇంకా ఈ టీజర్ ఇమేజ్‌లో నల్లటి ఫుల్-ఫేస్ హెల్మెట్ ధరించిన రైడర్, దాని వైజర్‌పై ఎర్రటి చంద్రబింబాన్ని చూడొచ్చు. అయితే కంపెనీ ఇమేజ్‌లో "అఞ్ఞఱం అంత్‌ ఖ , ఔ'ం ఖ ంఱఅఞ్ఞఅ" అని పేర్కొంది. ఇంకా ఈ యెజ్డి రోడ్‌స్టర్ స్పెషల్ ఎడిషన్ టీజర్?లోని క్యాప్షన్?లను గమనిస్తే "" అనే హ్యాష్‌ట్యాగ్ కూడా ఉంది.దీన్నిబట్టి యెజ్డి రోడ్‌స్టర్ ' ప్రత్యేక కాస్మెటిక్ డీటెయిలింగ్, యునిక్ పెయింట్ జాబ్‌ను కలిగి ఉంటుందని భావిస్తున్నారు, ఇది ప్రామాణిక మోడల్ నుంచి భిన్నంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రత్యేక ఎడిషన్ మోటార్‌సైకిల్‌లో ఆప్షనల్




యాక్సెసరీలను స్టాండర్డ్‌గా అందించవచ్చు, అయితే కంపెనీ దీనిపై పూర్తి వివరాలు ఇంకా నిర్ధారించలేదు.2025 యెజ్డి రోడ్‌స్టర్ డిజైన్: యెజ్డి రోడ్‌స్టర్‌లో లేటెస్ట్ వెర్షన్?ను ఇటీవలే ఆగస్టు 2025లో ప్రారంభించారు. ఇందులో కాస్మెటిక్ మార్పులు, మెకానికల్ అప్‌గ్రేడ్‌లు ఉన్నాయి. దీనిలో కొత్త రగ్ద్ రియర్ ఫెండర్, మెరుగైన ఎర్గోనామిక్స్ కోసం అప్డేటెడ్ హ్యాండిల్‌బార్లు, హెడ్‌ల్యాంప్‌లు టెయిల్‌లైట్‌లతో సహా కొత్త లైటింగ్ ఎలిమెంట్స్, అలాగే కొత్త ఇండికేటర్లు ఉన్నాయి.ఈ బైక్ క్రోమ్ బెజెల్‌తో కూడిన ఫుల్లీ డిజిటల్ సింగిల్-పాడ్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను కలిగి ఉంది. హ్యాండిల్‌బార్‌లలో ఖుదీ టైప్-ూా, టైప్-జ ఛార్జింగ్ పోర్ట్‌లు ఉన్నాయి. ఈ మోటార్‌సైకిల్?లో డ్యూయల్-ఛానల్ ూాదీూాతో డిస్క్ బ్రేక్‌లు, ట్యూబ్‌లెస్ టైర్లతో అల్లాయ్ వీల్స్ అందించారు.2025 యెజ్డి రోడ్‌స్టర్ ఇంజిన్: 2025 మోడల్‌లో అతిపెద్ద మార్పు కొత్త ఆల్ఫా2 334 ఎఎ సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్. ఈ ఇంజిన్ 29 ఎష్ట్రజూ, 29.8 చీఎ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మెరుగైన శుద్ధీకరణ, పనితీరు కోసం కంపెనీ ఈ ఇంజిన్‌ను అప్‌గ్రేడ్ చేసింది.హార్డ్‌వేర్ విషయానికొస్తే, ఇది ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కుల ద్వారా సస్పెండ్ చేసిన డబుల్-క్రెడిల్ ఫ్రేమ్‌ను, వెనుక భాగంలో ప్రీలోడ్-అడ్జస్టబుల్ ట్విన్ షాక్ అబ్జార్బర్‌లను కలిగి ఉంది.

# హరిద్ర గణపతి పూజ ఇలా చేస్తే- శుభ ఫలితాలు, సంతాన సౌభాగ్యం కలగడం తథ్యం!

జ్యోతిష శాస్త్రం ప్రకారం నవగ్రహాల్లో గురు గ్రహాన్ని శుభ గ్రహంగా భావిస్తారు. ఒక్క గురువు అనుకూలంగా ఉంటే చాలు మిగిలిన అన్ని గ్రహాలు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ శుభ ఫలితాలు పొందవచ్చు. కానీ గురు గ్రహం అనుకూలత లేకుండా మిగిలిన ఎన్ని గ్రహాలు అనుకూలంగా ఉన్నా లాభం లేదు. గురు గ్రహ అనుకూలత కోసం గురువును ఆరాధించడంతో పాటు కొన్ని ప్రత్యేక పరిహారాలు పాటించడం వల్ల శుభ ఫలితాలు పొందవచ్చునని జ్యోతిష శాస్త్ర పండితులు చెబుతున్నారు. ఆ పరిహారాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.



**హరిద్ర గణపతి**

పసుపు రంగు గురు గ్రహానికి ప్రతీక. హరిద్ర అంటే పసుపు అని అర్ధం. హరిద్ర గణపతి అంటే పసుపు కొమ్ము గణపతి అని అర్ధం. స్వచ్ఛమైన పసుపు కొమ్ము మీద గణపతి ఆకారాన్ని చెక్కి, ఆ గణపతిని పూజించిన గురు గ్రహ అనుగ్రహం కలుగుతాయి. జాతక చక్రంలో గురువు అనుకూలంగా లేని వారు పసుపు కొమ్ము గణపతిని పూజిస్తే వ్యతిరేక ఫలితాల నుంచి విముక్తి కలుగుతుంది.

**హరిద్ర గణపతి పూజ ఎలా చేయాలి?**

పూజామందిరంలో ఎరుపు లేదా పసుపు రంగు వస్త్రం పరిచి దానిపై పసుపుకొమ్ము గణపతిని ప్రతిష్ఠించాలి. పసుపు కొమ్ము గణపతికి దూపదీప నైవేద్యాలు సమర్పించి మనసులో ఉన్న కోరికను చెప్పుకోవాలి. "ఓం హరిద్ర గణపతాయనమః" అనే మంత్రాన్ని ప్రతిరోజు 108 సార్లు జపించాలి. గురు గ్రహ కారకత్వాల్లో సంతాన కారకత్వం ప్రధానమైనది. సంతాన సమస్యలు ఉన్నవారు పసుపు కొమ్ము గణపతిని పూజించడం మంచిది. ఈ పసుపు గణపతిని పూజించడం వెనుక ఒక కథ ఉంది.

**పసుపు కొమ్ము ఇలా పుట్టింది!**

త్రిపురాసురులనే ముగ్గురు రాక్షసుల లోకకంటకులై ప్రజలను పీడిస్తుండేవారు. చివరకు శివుని చేతిలో వారు ఓడిపోయిన, వారు ముగ్గురు ఏకకాలంలో మరణించేలా వరం ఇవ్వాలని శివుని కోరుకుంటారు. వారి కోరిక ప్రకారం వారిని ఒకే కాలంలో సంహరించే ప్రయత్నంలో నందీశ్వరుడు త్రి శృంగములు కలిగినవాడు కావున ముగ్గురిని తన శృంగముల్లో ఒకే కాలమందు పైకెత్తగా శివుడు తన త్రిశూలంతో వారి ముగ్గురిని ఏక కాలంలో సంహరిస్తాడు. ఈ సందర్భంగా జరిగిన ఒక చిన్న అపశ్రుతి వల్ల నంది మధ్య శృంగం త్రిశూల ఉద్ధృతికి నేల రాలింది. పరమేశ్వరుని వరం వల్ల నేలరాలిన ఆ 'పశువు కొమ్ము', పసుపు కొమ్ముగా మారి తొలి పూజలందుకొనే విఘ్నేశ్వరుని మూర్తి రూపంగా హరిద్ర మూర్తిగా పూజలందుకుంటోంది.

అందుకే మనం ఏ పూజ చేసినా, ఏ వ్రతం చేసినా, ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా ఆరంభంలో పసుపు గణపతిని చేసి పూజించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.

శుభానికి ప్రతీక పసుపు కొమ్ము గణపతి

గురుగ్రహం పసుపు వర్ణానికి అధిపతి. పసుపు కొమ్ము గణపతి శుభానికి ప్రతీక కావడం వల్ల మనం ఆరంభించే అర్చనాది కార్యక్రమాలు, ఆధ్యాత్మిక క్రతువులు శుభారంభాన్ని, మోక్ష కారకాన్ని కలుగజేస్తాయి. జ్యోతిష శాస్త్రంలో గురువు జ్ఞాన కారకుడు, సంతాన కారకుడు, గృహ సౌఖ్యం, ఆచారాలు మొదలైన వాటికి సంబంధించిన ఇబ్బందులు ఉన్నవారు పసుపు కొమ్ము గణపతిని పూజించడం మంచిది.

గురువు అంటే?

గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించేవాడని పురాణాలు చెబుతున్నాయి. జీవితంలో ఎదగడానికి, నిర్దేశించుకున్న ఆశయాలను నెరవేర్చుకోవడానికి అవసరమైన మార్గాన్ని సూచించి, ఆ దిశగా నడిపించేది గురువే. అలాంటి గురువు అనుగ్రహం కోసం దేవతల గురువైన 'బృహస్పతి'ని ప్రార్ధిస్తుంటాం.

**వ్యాధుల నుంచి రక్షించే గురు గ్రహం**

గురు గ్రహం ఒక రాశి నుంచి బయలుదేరి తిరిగి అదే రాశికి చేరుకోవడానికి 'పుష్కర కాలం' పడుతుంది. మేధోపరమైన ఉన్నత లక్షణాలను ప్రసాదించే గురువు, కొన్ని రకాల వ్యాధుల బారిన పడటానికి కారకుడు అవుతుంటాడు. జాతకంలో గురువు స్థానం సరిగ్గా లేనప్పుడు కాలేయ సంబంధమైన వ్యాధులు సంక్రమిస్తుంటాయి. ఇక పైకి తెలియకుండా లోలోపల విస్తరించే షుగర్, కేన్సర్ వంటి వ్యాధులు కూడా గురువు అనుగ్రహం లేకపోవడం వల్లనే కలుగుతాయి. ఇలాంటి వారు పసుపుకొమ్ము గణపతిని పూజించడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఈ గురువులు పూజనీయులు**

జాతకరీత్యా గురు గ్రహం అనుకూలంగా లేనప్పుడు కలిగే దుష్ఫలితాల బారి నుంచి ఉపశమనం కోసం దత్తాత్రేయ స్వామి, రాఘవేంద్ర స్వామి, శిరిడీ సాయిబాబా, రామకృష్ణ పరమహంస వంటి గురువులను పూజించడం వల్ల బృహస్పతి అనుగ్రహాన్ని పరిపూర్ణంగా పొందవచ్చు.

**శివస్వరూపం**

సాక్షాత్తు పరమేశ్వరుని స్వరూపంగా భావించే

# "షుగర్, బీపీ" కంట్రోల్లో ఉండాలా? - నిపుణులు ఏం చెప్తున్నారంటే!

సంపూర్ణ ఆరోగ్యం సొంతమవ్వాలంటే ఆహారంతో పాటు వ్యాయామమూ అవసరమే. శారీరక శ్రమ దీర్ఘకాలిక వ్యాధులను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. కొన్ని సాధారణ వ్యాయామాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, గుండెను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండటానికి చాలామంది ఒకే రకమైన వ్యాయామంపై దృష్టి పెట్టితే సరిపోతుందని భావిస్తారు. కానీ, ఏరోబిక్, స్ట్రెంత్, బ్యాలెన్స్ శిక్షణ కలయిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!బ్రిస్క్ వాకింగ్ : చాలామంది నడక వల్ల కలిగే ప్రయోజనాలను తక్కువగా అంచనా వేస్తారు. కానీ, రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇలా నడిస్తే బీపీ అదుపులో ఉండటంతో పాటు చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుందని చెబుతున్నారు. అలాగే, ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుందట. రోజు గంటసేపు నడవడం వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గడమే కాకుండా, శరీరంలోని బెల్లీ ఫ్యాట్ తగ్గించుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఈ క్రమంలో భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు పాటు నడవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఇది హృదయ స్పందన రేటును పెంచుతుందని, రక్త సరఫరాను మెరుగుపరుస్తుందని, రక్తపోటును తగ్గిస్తుందని పేర్కొంది.మీకు నిత్యం 'అజీర్తిగా' అనిపిస్తోందా? - అయితే మీలో 'ఆ సమస్య' ఉండొచ్చట!స్ట్రెంత్ ట్రైనింగ్ : చాలామంది స్ట్రెంత్ ట్రైనింగ్ అంటే కేవలం కండరాలను, బలాన్ని పెంచుకోవడానికి బరువులు ఎత్తడం మాత్రమే అనిపిస్తుంది. కానీ, ఇది రక్తప్రవాహంలో చేరే గ్లూకోజ్?ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా రక్తంలో అధిక చక్కెర స్థాయిలు వల్ల



గుండెపై పడే ఒత్తిడి తగ్గుతుందని వివరిస్తున్నారు. ఈ క్రమంలో టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో క్రమం తప్పకుండా చేసే స్ట్రెంత్ ట్రైనింగ్ వల్ల ూా1జ స్థాయిలు మెరుగుపడతాయని, చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది బరువు తగ్గడానికి కూడా ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది.యోగా : యోగ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తక్కువ తీవ్రత కలిగిన శారీరక కదలికలు, ధ్యానం, శ్వాస నియంత్రణను సమన్వయం చేస్తుంది. తద్వారా మనసుకి, శరీరానికి మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ముఖ్యంగా, బీపీ మందులు వాడే వారికి ఇది ఎంతో సహాయపడుతుంది.హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ : ఇందులో కొద్దిసేపు అత్యంత తీవ్రమైన వ్యాయామాలు, ఆ తర్వాత ఎక్కువసేపు తక్కువ తీవ్రత కలిగిన ఎక్సర్?సైజ్?లను మార్చి మార్చి చేస్తారు. ఇలా చేయడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం 40 శాతం తగ్గుతుందని చెబుతారు. ఈ క్రమంలో మధుమేహం ఉన్నవారిలో ఈ రకమైన శిక్షణ వల్ల మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇది గుండె ఆరోగ్యానికి కూడా గణనీయమైన ప్రయోజనాలను చేకూరుస్తుందని చెబుతున్నారు. అలాగే, రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుంది. వచ్చే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది.నీటి వ్యాయామాలు : నీటిలో చేసే వ్యాయామాలు కేవలం వినోదం లేదా విశ్రాంతి కోసం మాత్రమే కాదు. అవి మొత్తం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు. ఎలాగంటే, 45 నిమిషాల పాటు ఈత కొట్టడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి, రక్తపోటును తగ్గించుకోవచ్చు. మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుందని, కేలరీలను కరిగిస్తుందని, ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుందని పేర్కొంది.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# చెపాక్‌లో ఉర్విల్ ఊచకోత.. ఎనిమిదో ఓటమితో లక్నో ఔట్..!

లీగ్ దశ ఆఖర్లో గొప్పగా ఆడుతున్న సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ భారీ లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. చెపాక్‌లో ఉర్విల్ పటేల్ (65) రికార్డు అర్ధ శతకంతో మెరవగా.. లక్నో సూపర్ జెయింట్స్ సీఎస్కే 5 వికెట్లతో జయభేరి మోగించింది. 204 పరుగుల ఛేదనలో లక్నో బౌలర్ల భరతం పట్టిన ఉర్విల్.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(42)తో గెలుపు తోవలో నడిపాడు. కానీ.. మిడిల్ ఓవర్లలో షాదాబ్, దిగ్వేశ్ రథీల విజృంభణతో మ్యాచ్ లక్నోవైపు మళ్లింది. కానీ, డెత్ ఓవర్లలో ఇంప్యాక్ట్ సబ్ ప్రశాంత్ వీర్(18 నాటౌట్), శివం దూబే(15 నాటౌట్)లు కళ్లుచెదిరే సిక్సర్లతో లక్నో ఆశల్ని ఆడియాసలు చేశారు. పసుపు జెర్సీలతో నిండిపోయిన చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ విజయ గర్జన చేసింది. బౌలర్లు ప్రత్యర్థికి భారీ స్కోర్ సమర్పించిన చోట.. కుర్రాడు



ఉర్విల్ పటేల్(65 : 23 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా విరుచుకుపడగా లక్నో బౌలర్లు బెంబేలెత్తిపోయారు. ఆఖర్లో ఉత్కంఠ నెలకొన్నప్పటికీ.. డెత్ ఓవర్లలో ఇంప్యాక్ట్ సబ్ ప్రశాంత్ వీర్(18 నాటౌట్), శివం దూబే(15 నాటౌట్)లు ఒత్తిడికి లోన్వ కుండా చెన్నైకి 5 వికెట్ల విజయాన్ని కట్టబెట్టారు. ఆరో విక్టరీతో 12 పాయింట్లు సాధించిన చెన్నై.. టాప్-5లో నిలిచింది. 11 మ్యాచుల్లో ఎనిమిదింటా వైదొలిగింది.

# అర్ధ శతకంతో రెచ్చిపోయిన ఇంగ్లిస్.. చెన్నై ముందు భారీ లక్ష్యం..!

పంతొమ్మిదో సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో లేని లక్నో సూపర్ జెయింట్స్ భారీ స్కోర్ కొట్టింది. ఓపెనర్ జోష్ ఇంగ్లిస్(85) అర్ధ శతకంతో భారీ స్కోర్‌కు పునాది వేశాడు. కానీ, ఓవర్టన్(3-36), అన్షుల్ కంబోజ్(2-47)లు వికెట్ల వేటతో మిడిలార్డర్‌కు బ్రేకులు వేశారు. షాదాబ్ అహ్మద్(43 నాటౌట్), హిమ్మత్ సింగ్(17) డెత్ ఓవర్లలో ధనాధన్ ఆడి స్కోర్ రెండొందలు దాటించారు. ఒకదశలో 230 ప్లస్ కొట్టేలా కనిపించినా చివరకు వీరిద్దరి కృషి ఫలితంగా లక్నో 203కు పరిమితమైంది.
చెపాక్ స్టేడియంలో టాస్ ఓడిన లక్నోకు ఓపెనర్ జోష్ ఇంగ్లిస్(85) అదిరే



ఆరంభమిచ్చాడు. మిచెల్ మార్ష్(10), పూరన్(1)లు విఫలమైనా..పవర్ హిట్టింగ్‌తో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లకు చుక్కలు చూపిన ఇంగ్లిస్ 17 బంతుల్లోనే అర్ధ శతకంతో కదం తొక్కాడు. అతడి ధాటికి రాకెట్‌లా లక్నో స్కోర్ పరుగులు పెట్టింది. అయితే.. భారీ స్కోర్ దిశగా సాగుతున్న లక్నోను ఓవర్టన్ దెబ్బకొట్టాడు. పదో ఓవర్లో డేంజరస్ ఇంగ్లిస్, రిషభ్ పంత్(15)ను ఔట్ చేసి లక్నో స్కోర్ వేగానికి బ్రేకులు వేశాడు.
షాదాబ్ ధనాధన్ఓవర్టన్ విజృంభణతో 77/1తో పటిష్ఠ స్థితిలో ఉన్న లక్నో.. ఒక్కసారిగా తడబడింది. మర్క్‌రమ్(6), రఘువంశీ(18)లు త్వరగానే ఔటైనా.. షాదాబ్ అహ్మద్(47 నాటౌట్) నిలబడ్డాడు. ఓవర్టన్ వేసిన 19వ ఓవర్లో రెచ్చిపోయిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 4, 6, 4 కొట్టాడు. హిమ్మత్ చేశాడు.

# సీనియర్లకే మరో ఛాన్స్.. ఇద్దరు పేసర్లతో ప్రపంచకప్ స్క్వాడ్..!

మహిళల టీ20 ప్రపంచకప్ సమీపిస్తున్నందున బంగ్లాదేశ్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. నిగర్ సుల్తానా కెప్టెన్‌గా పదిహేను మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. గత ఎడిషన్ స్క్వాడ్‌లోని 11 మందికి మళ్లీ చోటు దక్కగా.. సీనియర్ షర్మీన్ సుల్తానా స్థానంలో టాపార్డర్ బ్యాటర్ తేజ్ నెహర్‌కు సెలెక్టర్లు అవకాశమ ఇచ్చారు. అయితే.. అందర్నీ ఆశ్చర్య పరుస్తూ ఈ ఐసీసీ ఈవెంట్‌లో ఇద్దరు పేసర్లతోనే బంగ్లా జట్టు ఆడనుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో పొట్టి ప్రపంచకప్ పండుగకు బంగ్లాదేశ్ మహిళల జట్టు సిద్ధమవుతోంది. స్క్వాడ్ ఎంపిక అనంతరం చీఫ్ సెలెక్టర్ సజాద్ అహ్మద్ మాట్లాడుతూ ఇద్దరు పేసర్లను మాత్రమే తీసుకోవడంపై వివరణ ఇచ్చాడు. 'బంగ్లాదేశ్



బృందంలో ఇద్దరు పేసర్లు ఉండడానికి కారణం పేసర్లు త్వరగా గాయపడుతారు. పైగా ఇంగ్లండ్‌లో వికెట్ ఒకప్పటిలా పేస్‌కు కాకుండా ఉపఖండం మాదిరిగా ఉంటుందని తెలిసింది. అంటే.. స్పిన్నర్లకు అనుకూలిస్తాయి. సో.. అందుకే స్పిన్నర్లపై నమ్మకం ఉంచాం. వన్డేల్లో రాణిస్తున్న షర్మీన్ సుల్తానా బదులు తేజ్ నెహర్‌ను ఎంపిక చేయడానికి కారణముంది. నెహర్ వైవిధ్యమైన ప్లేయర్. ఆమె ఓపెనింగ్ నుంచి ఆరో స్థానంలో ఎక్కడైనా ఆడగల సమర్థురాలు. డెత్ ఓవర్లలో తను గొప్పగా ఆడగలదు' అని సజాద్ వెల్లడించాడు. అంతేకాదు ఫార్మాట్‌కు తగ్గట్టుగా దూకుడైన ఆట ఆడేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నాడు. 'బంగ్లాదేశ్ జట్టు డిఫెన్స్ స్టయిల్ బ్యాటింగ్ అతిపెద్ద సమస్యగా మారింది. ఒక్కరాత్రిలోనే అంతా మారిపోతుందని నేను చెప్పను. కానీ, ఈ సమస్యను పరిష్కరించేందుకు సెలెక్టర్లు ప్రయత్నిస్తున్నారు' అని సజాద్ తెలిపాడు. టాపార్డర్‌లో నిగర్ సుల్తానా, షర్మీన్ అక్తర్, శోభనా మొస్త్రే, తేజ్ నెహర్ కీలకం కానున్నారు. నిరుడు భారత్, శ్రీలంక ఆతిథ్యమిచ్చిన వన్డే వరల్డ్‌కప్‌లో మెరిసిన యువ పేసర్ మరుఫా అక్తర్‌తో పాటు ఫరిహా ఇస్లాం కొత్త బంతిని పంచుకోనుంది. వరల్డ్‌కప్ సన్నాహకాల్లో భాగంగా నెదర్లాండ్స్, స్కాట్లాండ్‌తో ముక్కోణపు సిరీస్ ఆడనుంది. ఇంగ్లండ్ వేదికగా జూన్12 నుంచి పొట్టి ప్రపంచకప్ మొదలవ్వనుంది.
బంగ్లాదేశ్ ప్రపంచకప్ స్క్వాడ్ : నిగర్ సుల్తానా జోటీ(కెప్టెన్), నహిదా అక్తర్(వైస్ కెప్టెన్), షర్మీన్ అక్తర్, శోభనా మొస్త్రే, షోర్నా అక్తర్, రీతు మోని, రబేయ ఖాన్, పాహిమా ఖాతూన్, ఫరీహ ఇస్లాం, మరుఫా అక్తర్, షాంజిద అక్తర్, సుల్తానా ఖాతున్, దిలరా అక్తర్, జుయైరియా ఫిర్దౌస్, తాజ్ నెహర్.

## టాస్ ఆర్సీబీదే.. ముంబై ఓడిందంటే ఇంటికే..!



ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన ఆర్సీబీ కీలక మ్యాచ్ ఆడుతోంది. ఈ సీజన్‌లో తీవ్రంగా నిరాశపరుస్తున్న ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌ను ఢీ కొడుతోంది. రాయ్‌పూర్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన రజత్ పాటిదార్ బౌలింగ్ తీసుకున్నాడు. నాలుగో స్థానంలో కొనసాగుతున్న బెంగళూరు గెలిస్తే.. ముంబై ఇంటికి వెళ్లడం ఖాయం.
డబుల్ హెడర్ రెండో మ్యాచ్‌లో ఆర్సీబీ, ముంబై మధ్య కాసేపట్లో బిగ్ మ్యాచ్ జరుగనుంది. ఇరుజట్లకు ఇది చాలా కీలకమైన మ్యాచ్ కావడంతో విజయం కోసం హోరాహోరీ తప్పదు. ముంబై సారథి హార్దిక్ పాండ్యా అందుబాటులో లేకపోవడంతో సూర్యకుమార్ యాదవ్ టాస్‌కు వచ్చాడు. తొలుత బ్యాటింగ్ చేసేందుకు తాము ఆతమ విశ్వాసంతో ఉన్నామని చెప్పాడు సూర్య. ఆర్సీబీ తుది జట్టు : విరాట్ కోహ్లీ, జాకబ్ బెథెల్, పటిదార్(కెప్టెన్), జితేశ్ శర్మ(వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్, హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ, రసిక్ దార్ సలాం. ఇంప్యాక్ట్ సబ్స్అయ్యర్.

# ఆరో విజయంతో ప్లే ఆఫ్స్‌కు చేరువైన సీఎస్కే.. లక్నో ఖేల్ ఖతం..!

ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 204 పరుగుల భారీ లక్ష్యాన్ని 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. యువ బ్యాటర్ ఉర్విల్ పటేల్ కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది లక్నో బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టగా, చివరి ఓవర్‌లో శివమ్ దూబే వరుస సిక్సర్లతో మ్యాచ్‌ను ముగించాడు. ఈ ఓటమితో లక్నో టోర్నీ నుంచి దాదాపు నిష్క్రమించగా, సీఎస్కే 12 పాయింట్లతో ఐదో స్థానానికి చేరుకుని ప్లే ఆఫ్స్ అవకాశాలను మెరుగుపరుచుకుంది.
ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్.. ఆరో విజయాన్ని నమోదు చేసింది. ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచులో 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 204 పరుగుల లక్ష్యాన్ని మరో 4 బంతులు మిగిలి ఉండగానే ఛేజ్ చేసింది. 180కి పైగా పరుగుల లక్ష్యం అంటేనే హడలిపోయే చెన్నై సూపర్ కింగ్స్‌ను.. ఉర్విల్ పటేల్ తన అద్భుత బ్యాటింగ్‌తో గట్టెక్కించాడు. 23 బంతుల్లో 65 రన్స్ చేసి.. జట్టు విజయంలో కీలకపాత్ర



పోషించాడు. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ 203/8 పరుగులు చేసింది. జోష్ ఇంగ్లిస్ 33 బంతుల్లో 85 రన్స్ చేసి సత్తాచాటాడు. చివర్లో షాబాజ్ అహ్మద్ 25 బంతుల్లో 43 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. సీఎస్కే బౌలర్లలో జెమీ ఓవర్టన్ 3, అన్షుల్ కాంబోజ్ 2, నూర్ అహ్మద్ 1 వికెట్ తీశారు. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సీఎస్కేకు ఓపెనర్లు శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 22 బంతుల్లో 45 రన్స్ జోడించారు. ఆ తర్వాత వచ్చిన ఉర్విల్ పటేల్.. లక్నో బౌలర్లకు చుక్కలు చూపించాడు. దీంతో మ్యాచ్ గమనమే మారిపోయింది. తాను ఎదుర్కొన్న తొలి 9 బంతుల్లోనే 42 రన్స్ చేసిన అతడు.. 13 బంతుల్లో హాఫ్ సెంచరీ కొట్టాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డును సమం చేశాడు. పవర్ ప్లే ముగిసే సరికి సీఎస్కే 97/1తో నిలిచి విజయం దిశగా అడుగులు వేసింది.
కానీ 23 బంతుల్లో 65 రన్స్ చేశాక ఉర్విల్ పటేల్ ఔట్ అయ్యాడు. అప్పటి నుంచి మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. లక్నో బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో పరుగులు రావడం కష్టమైంది. సీఎస్కే వికెట్లు కూడా కోల్పోవడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. సీఎస్కే విజయానికి చివరి 3 ఓవర్లలో 30 రన్స్ అవసరం అయ్యాయి. చివరి ఓవర్‌లో 10 రన్స్ అవసరం కాగా.. తొలి రెండు బంతులను సిక్సర్‌గా మలిచిన దూబె.. మ్యాచ్ ముగించాడు. దీంతో సీఎస్కే.. ఐపీఎల్‌లో తన రెండో అత్యధిక విజయవంతమైన రన్ ఛేజ్‌ను పూర్తి చేసింది. ఈ విజయంతో సీఎస్కే. 12 పాయింట్లతో ఐదో ప్లేసుకు దూసుకొచ్చింది. ఇతర జట్లకు గట్టి హెచ్చరికలు పంపింది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ 8వ ఓటమితో.. టోర్నీ నుంచి నిష్క్రమించింది!

# చెన్నైకి కొత్త హీరో దొరికాడు.. ఉర్విల్ ఊచకోత.. 13 బంతుల్లో హాఫ్ సెంచరీ..!



చెన్నై సూపర్ కింగ్స్ యువ బ్యాటర్ ఉర్విల్ పటేల్ ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును చేరుకోవడం ద్వారా ఐపీఎల్ చరిత్రలో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డును (యశస్వి జైశ్వాల్‌తో కలిపి) సమం చేశాడు. 204 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సీఎస్కేకు ఉర్విల్ తన మెరుపు బ్యాటింగ్‌తో శుభారంభం అందించాడు. తొలి 9 బంతుల్లోనే 42 పరుగులు చేసిన అతడు, లక్నో బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు. ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ యంగ్ బ్యాటర్.. ఉర్విల్ పటేల్ రికార్డుల మోత మోగించాడు. ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచులో అతడు.. పెను విధ్వంసం సృష్టించాడు. 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ కొట్టాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డును సమం చేశాడు. గతంలో రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన యశస్వి జైశ్వాల్ కూడా ఇన్నే బంతుల్లో ఫిఫ్టీ కొట్టాడు. 204 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓపెనర్లు సంజూ శాంసన్, రుతురాజ్ గైక్వాడ్ మెరుపు శుభారంభం ఇచ్చారు. 22 బంతుల్లో 45 పరుగులు జోడించారు. 14 బంతుల్లో 28 రన్స్ చేసిన తర్వాత సంజూ శాంసన్ తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. అయితే ఈ ఆనందం లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లకు ఎంతో సేపు నిలవలేదు. ఉర్విల్ పటేల్ రూపంలో వారిపైకి పెను సునామీ దూసుకొచ్చింది.
చెన్నై సూపర్ కింగ్స్ యువ బ్యాటర్ ఉర్విల్ పటేల్ ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును చేరుకోవడం ద్వారా ఐపీఎల్ చరిత్రలో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డును (యశస్వి జైశ్వాల్‌తో కలిపి) సమం చేశాడు. 204 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సీఎస్కేకు ఉర్విల్ తన మెరుపు బ్యాటింగ్‌తో శుభారంభం అందించాడు. తొలి 9 బంతుల్లోనే 42 పరుగులు చేసిన అతడు, లక్నో బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు.
దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారించిన ఉర్విల్ పటేల్‌ను సీఎస్కే ఏరికోరి సొంతం చేసుకుంది. అయితే ఇప్పటివరకు అతడు స్థాయికి తగ్గ ప్రదర్శన మాత్రం చేయలేకపోయాడు. కానీ ప్లే ఆఫ్స్ చేరాలంటే గెలవాల్సిన మ్యాచులో సీఎస్కే తరఫున దుమ్మురేపాడు. క్రీజులోకి వచ్చినప్పటి నుంచి బాదడమే పనిగా పెట్టుకున్నాడు. తొలి బంతి నుంచి ఎటాకింగ్ గేమ్‌తో అదరగొట్టాడు. 1, 6, 6, 6, 6, 6, 4, 6, 1 ఇవి తొలి 9 బంతుల్లో అతడు నమోదు చేసిన స్కోర్లు. 9 బంతుల్లోనే అతడు 42 పరుగులు స్కోరు చేశాడు. మరో మూడు బంతుల్లో ఫిఫ్టీ స్కోరు చేస్తే.. ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ నమోదు చేసేవాడే. కానీ మిగతా 8 పరుగులు పూర్తి చేసేందుకు అతడు మరో నాలుగు బంతులు తీసుకున్నాడు. దీంతో 13 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్కును చేరుకున్నాడు. ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డును సమం చేశాడు. గతంలో ఈ రికార్డు యశస్వి జైశ్వాల్ పేరిట ఉండేది. అతడు ఐపీఎల్ 2023లో కేకేఆర్‌తో మ్యాచులో రాజస్థాన్ రాయల్స్ తరఫున 13 అందుకున్నాడు.

# వరల్డ్ రికార్డ్ సృష్టించిన వైభవ్ సూర్యవంశీ.. వంద సిక్సర్లను ఊదేసిన బుడ్డోడు


ఐపీఎల్ విధ్వంసకర బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ తాజాగా ఓ రికార్డును బద్దలు కొట్టాడు. ఐపీఎల్ పవర్ ప్లేలో అత్యధిక సిక్సర్లు నమోదు చేసిన ప్లేయర్‌గా నిలవడమే కాకుండా.. టీ20 హిస్టరీలోనే అతి తక్కువ బంతుల్లో వంద సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా కూడా వైభవ్ నిలిచాడు. కేవలం 514 బంతుల్లోనే వైభవ్ సూర్యవంశీ వంద సిక్సర్లు బాది అతి తక్కువ వయస్సులో ఈ రికార్డును క్రియేట్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. అంతేకాకుండా అభిషేక్ పేరిట ఉన్న 29 సిక్సర్ల పవర్ ప్లే రికార్డును కూడా బద్దలు కొట్టాడు.
ఐపీఎల్ బుల్లి డైనమైట్ వైభవ్ సూర్యవంశీ దెబ్బకు వరల్డ్ రికార్డులు సలాములు కొడుతున్నాయి. ఇప్పటికే 35 బంతుల్లో సెంచరీ, 36 బంతుల్లో సెంచరీలతో ఇండియా తరఫున ఐపీఎల్ ఫాస్టెస్ట్ సెంచరీలు చేసిన వైభవ్ సూర్యవంశీ .. ఇప్పుడు సిక్సర్ల జాబితాలో ఏకంగా ప్రపంచ రికార్డు బద్దలుకొట్టాడు. టీ20 కెరీర్‌లో అత్యంత తక్కువ వయస్సులో వంద సిక్సర్లు అందుకున్న ఆటగాడిగా వైభవ్



సూర్యవంశీ రికార్డు సృష్టించాడు.
2025లో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ ఆ ఏడాదే గుజరాత్ టైటాన్స్‌పై 35 బంతుల్లో సెంచరీ చేసి క్రికెట్ బాస్ క్రిస్ గేల్ తర్వాత ఈ ఫీట్‌ను అందుకున్న ఆటగాడిగా నిలిచాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 36 బంతుల్లోనే సెంచరీ బాది మరోసారి భారత క్రికెటర్లలో అతి తక్కువ బంతుల్లో సెంచరీ చేసిన ఆటగాళ్ల జాబితాలో ఒకటి, రెండు స్థానాల్లోనూ సూర్యవంశీనే నిలిచాడు. జైపూర్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ తొలి ఓవర్‌లో తాను ఎదుర్కొన్న మొదటి బంతినే సిక్సర్‌గా మలిచి వంద సిక్సర్లను నమోదు చేశాడు. టీ20 హిస్టరీలోనే అతి తక్కువ బంతుల్లో వంద సిక్సర్లు నమోదు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. కేవలం 514 బంతుల్లోనే వంద సిక్సర్లు బాదిన యంగెస్ట్ ప్లేయర్‌గానూ సూర్యవంశీ నిలవడం విశేషం. దాంతో పాటు పవర్ ప్లేలో ఇప్పటి వరకు అత్యధిక సిక్సర్లు నమోదు చేసిన ప్లేయర్‌గా కూడా వైభవ్ సూర్యవంశీనే నిలవడం విశేషం. ఇప్పటి వరకు ఈ రికార్డు వరల్డ్ నెంబర్ వన్ టీ20 బ్యాటర్ అభిషేక్ శర్మ పేరు మీద ఉండగా.. తాజాగా ఆ రికార్డును సూర్యవంశీ బ్రేక్ చేశాడు. వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026 ఇంకా మ్యాచ్‌లు మిగిలుండగానే పవర్ ప్లేలో 30 సిక్సర్లు నమోదు చేశాడు. 2024లో అభిషేక్ శర్మ 29, 2026లో అభిషేక్ శర్మ 27, 2008లో సనత్ జయసూర్య 22, 2024లో ట్రావిస్ హెడ్ 22, 2025లో యశస్వి జైస్వాల్ 22 సిక్సర్లతో వైభవ్ తర్వాత స్థానాల్లో నిలిచారు.

# ఐపీఎల్‌లో సంచలనం.. రికార్డు హాఫ్ సెంచరీ బాదిన అన్‌క్యాప్డ్ ప్లేయర్..!

ఐపీఎల్‌లో అన్‌క్యాప్డ్ ప్లేయర్ ఉర్విల్ పటేల్ చరిత్ర సృష్టించాడు. పంతొమ్మిదో సీజన్‌లో తొలిసారి బ్యాట్ ఝులిపించిన ఈ చెన్నై చిన్నోడు రికార్డు అర్ధ శతకంతో రికార్డు నెలకొల్పాడు. చెపాక్ స్టేడియంలో పూనకం వచ్చినట్టే ఆడిన ఉర్విల్.. ఏకంగా 13 బంతుల్లోనే యాభై రన్స్‌తో చెలరేగాడు. తద్వారా ఈ మెగా టోర్నీ చరిత్రలో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీతో యశస్వీ జైస్వాల్( రికార్డను సమం చేశాడీ హిట్టర్. చెపాక్ స్టేడియంలో సిక్సర్ల వర్షం కురిపించాడు ఉర్విల్ పటేల్. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లను ఊచకోత కోసిన ఉర్విల్.. ఎదుర్కొన్న ఎనిమి ది బంతులను.. 1, 6, 6, 6, 6, 4, 6 గా మలిచి అర్ధ శతకానికి చేరువయ్యాడు. అవేశ్ ఖాన్, దిగ్వేజ్ రథీ బౌలింగ్‌ను తుత్తునియలు చేసిన ఉర్విల్.. షమీ, షాదాబ్‌ను ఉతికేస్తూ 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీతో చరిత్ర లిఖించాడు. కోల్‌కతా నైట్ రైడర్స్2023లో




యశస్వీ జైస్వాల్ నెలకొల్పిన వేగవంతమైన ఫిఫ్టీ రికార్డును ఉర్విల్ సమం చేశాడు. కమిన్స్, కేఎల్ రాహుల్, రొమారియో షెపర్డ్ 14 బంతుల్లో అర్ధ శతకంతో ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.
ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ వీళ్లే..యశస్వీ జైస్వాల్ (రాజస్థాన్ రాయల్స్)- 13 బంతుల్లో -- కోల్‌కతాపై 2023లో. ఉర్విల్ పటేల్ (చెన్నై సూపర్ కింగ్స్) -- 13 బంతుల్లో -- లక్నోపై 2026లో. కేఎల్ రాహుల్(పంజాబ్ కింగ్స్) -- 14 బంతుల్లో -- ఢిల్లీ క్యాపిటల్స్‌పై 2018లో. ప్యాట్ కమిన్స్(కోల్‌కతా నైట్ రైడర్స్) -- 14 బంతుల్లో ముంబై ఇండి యన్స్‌పై 2022లో. రొమారియో షెపర్ (ఆర్సీబీ)- 14 బంతుల్లో -- చెన్నై సూపర్ కింగ్స్‌పై 2025లో .

## 'సండే కూడా హాలిడే లేదా అమ్మా'.. మహేష్ బాబు కామెడీ టైమింగ్ మామూలుగా ఉండదు మరి



సూపర్ స్టార్ మహేష్ బాబు తనదైన స్టైల్‌లో వేసిన ఒక చిన్న జోక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'వారణాసి' సినిమా షూటింగ్ విరామంలో విదేశాలకు వెళ్లిన మహేష్, తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్ వద్ద తనను ఫోటోలు తీస్తున్న కెమెరామెన్లను చూసి "సండే కూడా హాలిడే లేదా అమ్మా" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. మహేష్ సెటైరికల్ జోక్ కి సంబంధించిన ఈ వీడియో ఇప్పుడు నెట్టింట సందడి చేస్తోంది.
సూపర్ స్టార్ మహేష్ బాబు తన సినిమాల్లో ఎంత కామెడీ చేస్తారో, రియల్ లైఫ్ లోనూ అంతే సరదాగా ఉంటారు. సెట్స్ లో ఎప్పుడూ జోకులు వేస్తూ అందరినీ నవ్విస్తుంటారు. మహేష్ కామెడీ టైమింగ్ మామూలుగా ఉండదని ఆయనతో కలిసి వర్క్ చేసిన నటీనటులు, దర్శకులు చెబుతుంటారు. ఇంటర్వ్యూలో ఆయన వేసే పంచులు, కౌంటర్లు నవ్వులు పూయిస్తుంటాయి. అలానే ఇప్పుడు ఎయిర్ పోర్టులో ఫోటోగ్రాఫర్స్ తో ఫన్నీగా మాట్లాడిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మహేష్ బాబు ప్రస్తుతం 'వారణాసి' సినిమా చేస్తున్నారనే సంగతి తెలిసిందే. ఇటీవలే షూటింగ్ కి కాస్త బ్రేక్ ఇచ్చి, విదేశాలకు వెళ్లారు. జర్మనీలోని బ్లాక్ ఫారెస్ట్ ప్రాంతానికి వెళ్లి ట్రెక్కింగ్, ట్రైనింగ్ తీసుకున్నారు. ఈ విషయాన్ని మహేష్ స్వయంగా ఇన్స్టాగ్రామ్ లో వెల్లడించారు. అయితే మహేష్ తన హాలిడే ముగించుకొని, ఆదివారం తిరిగి హైదరాబాద్ లో ల్యాండ్ అయ్యారు. శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుంచి మహేష్ బయటకు వస్తున్న వీడియోలు, ఫోటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.
మహేష్ బాబు ఎయిర్ పోర్టు నుంచి వస్తున్న సమయంలో, ఆయన్ను ఫోటోలు తీయడానికి కెమెరామెన్లు ఎగబడ్డారు. ఈ సందర్భంగా "సండే కూడా హాలిడే లేదా అమ్మా" అంటూ మహేష్ తన కామెడీ టైమింగ్ తో అలరించారు. ఇది చూసిన సూపర్ స్టార్ అభిమానులు.. బాబుతో కామెంట్లు చేస్తున్నారు.

## సీఎం చైర్‌లో కూర్చున్న విజయ్.. 'జన నాయగన్' విడుదలపై నిర్మాత ఆసక్తికర వ్యాఖ్యలు



దళపతి విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో, ఆయన ఆఖరి చిత్రం 'జన నాయగన్' విడుదలపై చర్చ మొదలైంది. ఈ చిత్రం సంక్రాంతికే రావాల్సి ఉన్నా సెన్సార్ బోర్డు అభ్యంతరాల వల్ల నిలిచిపోయింది. తాజాగా నిర్మాత కేవీఎన్ మాట్లాడుతూ.. విజయ్ ఇప్పుడు వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ 'జన నాయగన్' అయ్యారని, సెన్సార్ సర్టిఫికెట్ రాగానే సినిమాను విడుదల చేస్తామని వెల్లడించారు. దళపతి విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. గత నాలుగైదు రోజులుగా పొలిటికల్ థ్రిల్లర్ ను తలపించేలా సాగిన ఉత్కంఠకు తెర దించుతూ, రాష్ట్రంలో టీవీకే ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ సందర్భంగా సినీ ప్రముఖులు, అభిమానులు కొత్త సీఎంకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మరోవైపు సోషల్ మీడియాలో విజయ్ చివరి సినిమా ' జన నాయగన్ ' గురించి చర్చలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్మాత వెంకట్ కె.నారాయణ సినిమా విడుదలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.విజయ్ హీరోగా హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'జన నాయగన్'. ఇది తన కెరీర్ లో ఆఖరి చిత్రమని దళపతి ఎన్నికలకు ముందే ప్రకటించారు. అందుకే అభిమానులు ఆయనకు బ్లాక్ బస్టర్ హిట్టు ఇవ్వాలని చూశారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ సెన్సార్ బోర్డు సినిమా విడుదలను అడ్డుకుంది. అయితే ఇప్పుడు తమిళనాట విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో, 'జన నాయగన్' రిలీజుకు మార్గంవినిపిస్తోంది.

## 'పవన్ కల్యాణ్ పేరు వెనుక ఓ కథ ఉంది.. భార్య ముందు బలాదూర్ అని చెప్పే ప్రయత్నమే పురుష




వీరు ఉలవల పవన్ కళ్యాణ్ హీరోగా డెబ్యూ ఇస్తున్న చిత్రం పురుష: (్రబతీబంష్ఘుష్ఘు). ప్రతీ మగాడి యుద్ధం (విజయం) వెనుక ఓ ఆడది ఉంటుంది. స్వేచ్ఛ కోసం భర్త చేసే అలుపెరుగని పోరాటం.. అంటూ సరికొత్త కాన్సెప్ట్‌తో వస్తోన్న ఈ మూవీలో సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు.ఫ్యామిలీ కామెడీ ఎంటం ్టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రాన్ని మే 22న గ్రాండ్‌గా విడుదలచేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి సినిమా విశేషాలు పంచుకున్నారు. పాపులర్ యాక్టర్ సప్తగిరి మాట్లాడుతూ.. ఈ అబ్బాయి పవన్ కల్యాణ్ అనే పేరు పెట్టుకున్నాడు. దాని వెనుక ఒక కథ కూడా ఉంది. వీళ్ల నాన్న పవన్‌కల్యాణ్‌కు పెద్ద అభిమాని. తమ్ముడు సినిమా చూసిన తర్వాత ఈయన పుట్టాడు కాబట్టి.. పవన్‌కల్యాణ్ అభిమాని కాబట్టివాళ్లు నాన్న ఈ అబ్బాయికి పవన్‌కల్యాణ్ అనే పేరు పెట్టారన్నాడు. థియేటర్లకు జనాలు రావడమే కష్టమైన ఈ రోజుల్లో వాళ్ల అబ్బాయి మీద ప్రేమతో భారీ బడ్జెట్ పెట్టి మా అబ్బాయినిస్క్రీన్‌పై నేను హీరోగా చూడాలని ఎంతో ఇష్టపడి ఆయన కష్టపడి సంపాదించిన డబ్బును ఈ సినిమా కోసం పెట్టారు. ఈ పవన్ కల్యాణ్‌కు మంచి భవిష్యత్ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నాడు .ఉప్పుకర్పురంబు నొక్క పోలిక నుండు.. చూడ చూడ రుచుల జాడవేరు.. పురుషులందు పుణ్య పురుషులు వేరయా.. విశ్వదాభిరామ వినుర వేమ అనే పద్యాన్ని చెప్పిన సప్తగిరి.. పురుషులందు పుణ్య పురుషులైనా. మహాబలులైనా. ధైర్యవంతులైనా.. గండరగండులైనా.. ఎలాంటి వారైనా సరే భార్య ముందు బలాదూర్ అని చెప్పే ప్రయత్నమే ఈ సినిమా అన్నాడు. ఈ రోజుల్లో సినిమా రావాలంటే ఆ డైరెక్టర్ అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ చేశాడని డైరెక్టర్‌కు పేరొస్తేనే జనాలు లోపలికి వస్తున్నారు. ఆ స్థితిలో ఉన్నాం కాబట్టి ఈ సినిమా మొత్తం మా వీరు ఉలవలపై ఆధారపడి ఉంది. ఆయన తప్పకుండా తన మార్క్‌ను చూపించే ప్రయత్నం చేశారు. మేం మొన్ననే సినిమా చూశామన్నాడు సప్తగిరి.
పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఈ మూవీ మొదలైనప్పుడు సప్తగిరి అన్నను, కసిరెడ్డి అన్నను లేదా బయట ఏదైనా సందర్భంలో ఎవరైనా సెలబ్రిటీని చూసినప్పుడు లైవ్‌లో చూశామన్నా ఫీలింగ్ వచ్చేది.

## వ్యాఖ్యాతగా మారిన శిల్పా శెట్టి.. జీ5లో వస్తున్న 'మా హై నా'!




బాలీవుడ్ నటి శిల్పా శెట్టి కుంద్రా వ్యాఖ్యాతగా 'మా హై నా' అనే సరికొత్త హిందీ కామెడీ కుకింగ్ షో త్వరలో ప్రారంభం కాబోతుంది. ఈ మేరకు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 ఆదివారం అధికారిక ప్రకటనను విడుదల చేసింది. మొత్తం పది ఎపిసోడ్ల పాటు సాగే ఈ సిరీస్‌లో ఆరుగురు సినీ సెలబ్రిటీలు తమ తల్లులతో కలిసి పాల్గొనబోతున్నారు. లిల్ ఫ్రోడో ప్రొడక్షన్స్ హౌస్ నిర్మిస్తున్న ఈ షోలో నేటి తరం యువత జీవనశైలికి మరియు తల్లుల సాంప్రదాయ ఆలోచనలకు మధ్య ఉన్న అనుబంధాన్ని వంటగది వేదికగా ఆసక్తికరంగా చూపించనున్నారు.ఈ కార్యక్రమంలో సునీతా అహూజా-టీనా అహూజా, ఊర్వశి ధోలాకియా-క్షితిజ్ ధోలాకియా, తాన్య మిట్టల్-సునీతా మిట్టల్, గుల్లు-మునేష్ తన్వర్, షాహిదా అన్సారీ-అఫ్షాన్, మరియు భాగ్యశ్రీ శర్మ-రింజు శర్మలు జంటలుగా సందడి చేయబోతున్నట్లు తెలుస్తుంది. వంటలు చేస్తూనే ఒకరికొకరు ఎదురయ్యే భావోద్వేగాలు, చిన్నపాటి గొడవలు మరియు జ్ఞాపకాలను ఈ షో కళ్లకు కట్టనుంది. యువతకు మరియు వారి తల్లులకు మధ్య ఉండే ప్రత్యేక బంధాన్ని సరికొత్త కోణంలో చూపించడమే ఈ షో ఉద్దేశమని జీ5 హిందీ బిజినెస్ హెడ్ కావేరి దాస్ తెలిపారు.

## హీరోయిన్ల పారితోషికం తగ్గించడంపైనే ఫోకస్.. హాట్ టాపిక్‌గా కృతిసనన్ కామెంట్స్



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని భామ కృతిసనన్. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా టాలీవుడ్‌లో ఈ భామకున్న ఫ్యాన్ బేస్ ఎక్కువే అని చెప్పాలి. చాలా కాలంగా హిందీ సినిమాలకే పరిమితమైన ఈ ముద్దుగుమ్మ కాస్ట్ కటింగ్ కారణంగా హీరోయిన్లు ఎలా ప్రభావితం అవుతున్నారో చెప్పుకొచ్చింది కృతిసనన్. బడ్జెట్ నియంత్రణలో భాగంగా నిర్మాతలు మొదట హీరోయిన్ల పారితోషికం తగ్గించడంపైనే ఫోకస్ పెడుతున్నారని తాజాగా ఓ చర్చ నెట్టింట కొనసాగుతుంది.ఈ విషయమై కృతిసనన్ మాట్లాడుతూ.. మధ్య శ్రేణి (మిడ్ రేంజ్ హీరోయిన్లు) రెమ్యునరేషన్లను నిర్మాతలు పున: పరిశీలిస్తున్నారంది. అయితే ఇండస్ట్రీలో స్టార్ హీరోలకు ఇచ్చే భారీ రెమ్యునరేషన్లపై ఇప్పటికీ అతి తక్కువ స్థాయిలో చర్చ నడుస్తుందని చెప్పింది.కాస్ట్ కటింగ్ ఎఫెక్ట్ ప్రధానంగా హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులపైనే పడుతుందని అభిప్రాయపడ్డింది. అదే సమయంలో కేవలం టాప్ హీరోల రెమ్యునరేషన్లు తగ్గించుకుంటేనే మార్పు మొదలవుతుందని ఓ వర్గానికి చెందిన దర్శకనిర్మాతలు నమ్ముతున్నారని చెప్పుకొచ్చింది.

## డిప్రెషన్ వల్ల లాభాలు కూడా ఉన్నాయా?.. అయితే పూరీ జగన్నాథ్ చెప్పే ఈ మాటలు వినాల్సిందే!




డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తన 'పూరీ మ్యూజింగ్స్' పాడ్‌కాస్ట్‌లో భాగంగా 'డిప్రెషన్' (మానసిక కుంగుబాటు) గురించి సరికొత్త కోణంలో విశ్లేషించారు. సాధారణంగా నెగెటివ్ అనిపించే ఈ స్థితిలో కూడా మనిషి తనను తాను నిర్మించుకోవడానికి కొన్ని అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. డిప్రెషన్ అనేది కేవలం బాధ మాత్రమే కాదని, అది మనల్ని మనం నిజాయితీగా సమీక్షించుకోవడానికి లభించే విరామం వంటిదని పూరీ పేర్కొన్నారు. ఒంటరితనం మనలో అనలిటికల్ థింకింగ్, ఎంపతీని పెంచుతుందని చెప్పారు. ఇంకా ఆయన ఏం చెప్పారంటే...సాధారణంగా నెగెటివ్ గా భావించే డిప్రెషన్ వల్ల కూడా కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయని చెబుతున్నారు దర్శకుడు పూరీ జగన్నాథ్ . తన 'పూరీ మ్యూజింగ్స్' పాడ్ కాస్ట్ లో తాజాగా 'డిప్రెషన్' గురించి ఆయన మాట్లాడారు. వేగంగా సాగే జీవితంలో ఒంటరితనం మనల్ని మనం నిజాయితీగా విశ్లేషించుకోవడానికి, మన తప్పులను సరిదిద్దుకోవడానికి ఒక అవకాశాన్ని ఇస్తుందని పూరీ పేర్కొన్నారు. తీవ్రమైన మానసిక కుంగుబాటు హానికరమే అయినప్పటికీ, దానిని ఒక ప్రయోజనకరమైన సంకేతంగా వాడుకోవచ్చని తెలిపారు. ఆ విధంగా డిప్రెషన్ నుంచి గొప్ప విజయాలు సాధించిన అబ్రహం లింకన్, లేడీ గాగా లాంటి ప్రముఖులను ఉదాహరణగా చెప్పా రు. బాధ శాశ్వతం కాదని, చీకటి తర్వాత వెలుగు కచ్చితంగా వస్తుందని పూరీ అన్నారు."డిప్రెషన్ మంచిది కాదని మనందరికీ తెలుసు. అయినా ఏదో సమయంలో అందరం డిప్రెషన్ కి గురవుతాం. అయితే ఒక్కోసారి ఇలా డిప్రెస్ అయి కూర్చోవడం వలన, ఇండైరెక్ట్ గా కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. డిప్రెషన్ వల్ల మనం స్లో డౌన్ అయిపోతాం. ఈ ఫాస్ట్ పేస్డ్ లైఫ్ లో ఇలాంటి పాజ్ మనకి అవసరం కూడా. ఫ్రెండ్స్ ని కలవడం మానేస్తావ్. మూడ్ ఆఫ్ అయి ఒంటరిగా కూర్చుంటావ్. నిరాశ మిమ్మల్ని గాఢమైన ఆలోచనల్లోకి నెట్టివేస్తుంది. మీ అలవాట్ల గురించి, మీ సంబంధాల గురించి, మీరు వెళుతున్న దారి గురించి.. మిమ్మల్ని మీరే ప్రశ్నించుకుంటారు. చాలా నిజాయితీగా మిమ్మల్ని మీరు విశ్లేషించుకుంటారు. మీలో అనలిటికల్ థింకింగ్ పెరుగుతుంది"
"మిగతా వాళ్ళతో పాటు మీరు చేస్తున్న తప్పులు కూడా మీకు అర్థం అవుతాయి. ఎవరికో మీరు చెప్పిన సమాధానాలు మంచిగా లేవని మీకు అర్థం అవుతుంది. లేదా కొంతమందితో అలా ప్రవర్తించకుండా ఉండాల్సింది అని మీరు ఫీల్ అవుతారు. మీరు ఎందుకు వెనకపడ్డారు.. ఎక్కడ దారి తప్పుతున్నారో తెలుసుకుంటారు. ఇంతకుముందు మీరు సీరియస్ గా తీసుకున్న విషయాలు, సిల్లీ థింగ్స్ అని అర్థమవుతుంది. డిప్రెషన్ కి గురైనవాళ్ళు బాధను చాలా బాగా అర్థం చేసుకుంటారు. మిగతా వాళ్ళ పెయిన్ కూడా ఇంతకు ముందు కంటే బాగా అర్థం చేసుకుంటారు. దానివల్ల మీరు లెస్ జడ్జిమెంటల్ గా తయారవుతారు. మీలో ఎంపతీ పెరుగుతుంది. మీ రిలేషన్స్ బెటర్ అవుతాయి. మీరు ఒక ఆర్టిస్ట్ గాని, రైటర్ గాని, మ్యూజిషియన్ అయితే.. డిప్రెషన్ తర్వాత మీ నుండి వచ్చే వర్క్ చాలా
మీనింగ్ ఫుల్ గా ఉంటుంది"

## ఏంటి భయ్యా.. 'పెద్ది' టికెట్ ధర 40 డాలర్లా.. ఇదేమన్నా 'బాహుబలి', 'వారణాసి' అనుకుంటున్నారా?




రామ్ చరణ్ నటించిన 'పెద్ది' సినిమా జూన్ 4న విడుదల కానుంది. అయితే అమెరికాలో ఈ మూవీ ప్రీమియర్ టికెట్ ధరలు వి38 నుండి వి42 వరకు ఉండటంపై ఓ సినీ ప్రేమికుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇది 'బాహుబలి', 'వారణాసి' లేదా 'ఆర్ఆర్ఆర్' అంతటి భారీ సినిమా కాకపోయినా ఇంత రేటు పెట్టడం దోపిడీయేనని విమర్శించాడు. మరోవైపు టికెట్ రెట్లపై యూఎస్ డిస్ట్రిబ్యూటర్లు స్పందిస్తూ.. స్పెషల్ ఫార్మాట్స్ వల్లే ధరలు ఎక్కువగా ఉన్నాయని వివరణ ఇచ్చారు.
ఏంటి భయ్యా.. 'పెద్ది' టికెట్ 40 డాలర్లా?.. ఇదేమన్నా ===, 'బాహుబలి', 'వారణాసి' అనుకుంటున్నారా?.. యూఎస్ ఆడియన్ ఆవేదన!(ఫోటోలు- ౧ఘుఘ్ఘుఎ ౨వశ్రీబస్త్రబ)
రామ్ చరణ్ హీరోగా నటించిన 'పెద్ది' సినిమా మరో మూడు వారాల్లో ప్రేక్షకుల ముందుకి రానుంది. జూన్ 4న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. యూఎస్ఏలో ఒకరోజు ముందుగానే థియేటర్లలోకి రాబోతోంది. జూన్ 3న ప్రీమియర్లు పడబోతున్నాయి. ఇప్పటికే ఓవర్ సీస్ లో అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. అయితే యూఎస్ఏలో 'పెద్ది' టికెట్ రేట్లు మరీ ఎక్కువగా ఉన్నాయని ఓ సినీ ప్రియుడు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.'పెద్ది' చిత్రాన్ని ప్రత్యంగిర సినిమాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఓవర్ సీస్ లో రిలీజ్ చేస్తోంది. నార్త్ అమెరికాలో టికెట్ బుకింగ్స్ తెరుచుకున్న కొన్ని గంటల్లోనే ప్రీసేల్స్ లక్ష డాలర్ల మార్క్ దాటేసింది. ఇది తెలుగు సినిమాల్లో ఆల్ టైమ్ రికార్డ్. ఇప్పటికే ఉత్తర అమెరికా ప్రీమియర్లకు 5000ం టికెట్లు అమ్ముడయ్యాయని, ఇంకా పెరుగుతూనే ఉన్నాయని చిత్ర బృందం అఫీషియల్ పోస్ట్ పెట్టింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని పేర్కొంది. అయితే యూఎస్ఏలో ప్రీమియర్ల టికెట్ ధర వి38 పెట్టినట్లు తెలుస్తోంది. ట్యాక్స్ కలుపుకొని 40 డాలర్లు దాటుతోందని యూఎస్ మూవీ లవర్ ఒకరు వీడియో పోస్ట్ చేశాడు. అంత రేటు పెట్టడానికి ఇదేమన్నా ===, 'బాహుబలి' మూవీనా? లేదా 'వారణాసి' సినిమానా? అని ప్రశ్నించాడు.

## 'మనీ హైస్ట్' ఫ్రాంచైజీ నుంచి మరో క్రేజీ సిరీస్.. అనౌన్స్‌మెంట్ టీజర్ విడుదల!




ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన స్పెయిన్ సిరీస్ 'మనీ హైస్ట్' (లా కాసా డి పాపెల్) అభిమానులకు నెట్‌ఫ్లిక్స్ తీపి కబురు అందించింది. 2021లో ఐదు సీజన్లతో ఈ ఒరిజినల్ సిరీస్ ముగిసినప్పటికీ, ఈ ఫ్రాంచైజీని మరింత విస్తరించనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా సిరీస్‌కి సంబంధించిన కొత్త టీజర్‌ను విడుదల చేసింది. మనీ హైస్ట్ ప్రపంచం కొనసాగబోతుంది అనే పేరుతో విడుదలైన కొత్త టీజర్ మరింత రసవత్తరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సిరీస్‌కు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించబోతున్నట్లు తెలిపింది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567